
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
20
శనివారం 19 ఆగస్టు 2017





చిత్రం.. భళారే విచిత్రం!

- కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది చిత్రం..
- ఎన్నో విలువైన రూపాలు, జ్ఞాపకాలను ఇప్పటికీ, ఎప్పటికీ కళ్ల ముందు ఉంచేదే ఫొటో..
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

...సెంటర్ స్ప్రెడ్‌లో



తగ్గని బ్యాగు భారం!

- ఉభయ జిల్లాల్లో నేటికీ బండెడు పుస్తకాలతోనే బడికి వెళ్తున్న విద్యార్థులు
- ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న విద్యాసంస్థలు
- ఏ ఒక్క పాఠశాలలోనూ అమలు కాని నిబంధనలు
- జీవో 22ను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ స్కూళ్లు
- విద్యార్థుల బ్యాగుల బరువును తగ్గించని పరిస్థితి
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- భారాన్ని తగ్గించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం


8



కామారెడ్డిలో పెద్ద పెద్ద బ్యాగులతో స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు

విద్యార్థుల బ్యాగు భారం నేటికీ తగ్గడం లేదు. పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిత్యం తీసుకెళ్లే పుస్తకాల సంఖ్యను తగ్గించాలని నెల రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 22ను ప్రత్యేకంగా జారీ చేసినా.. విద్యాసంస్థలు మాత్రం పట్టించుకోవడం లేదు. కామారెడ్డి, నిజామాబాద్ రెండు జిల్లాల్లోనూ ఈ నిబంధన అమలు కావడం లేదు. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నాయి. ముందుగా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పుస్తకాల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం సూచించినప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థులు నిత్యం బండెడు బరువును మోసుకుంటూనే బడికి వెళ్లి వస్తున్నారు. ఇప్పటికైనా విద్యా సంస్థలు స్పందించి బ్యాగుల భారం నుంచి తమ పిల్లలకు విముక్తి కలిగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. మరి ఇకనైనా విద్యా సంస్థల యాజమాన్యాలు మారుతాయో? లేదో? వేచి చూడాల్సిందే..


(ఆంధ్రజ్యోతి, కామారెడ్డి)



ఇక పక్కాగా.. ఓటరు లెక్క!

- త్వరలో ఐఆర్ఈఆర్ కార్యక్రమం
- ఇంటి నెంబర్‌తో ఓటర్లకు జియోట్యాగ్
- కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఇప్పటికే బీఎల్‌వోలకు ట్యాబ్‌ల అందజేత
- అక్కడే తప్పుల సవరణ

ఓటరు లెక్క.. పక్కాగా తేలనుంది. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఓటర్లను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. ఈ మేరకు ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోల్ రోల్స్ (ఐఆర్ఈఆర్) కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. బూత్ లెవల్ అధికారుల(బీఎల్‌వో)కు ట్యాబ్‌లను అందజేశారు. ఇటీవల వీరికి శిక్షణ కూడా ఇచ్చారు. దేశ వ్యాప్తంగా తొలుత అర్బన్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆ తర్వాత రూరల్ ప్రాంతాల్లో చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు.



8



మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఏడీ అనురాధ

- పట్టణంలో సానిటేషన్ దారుణంగా ఉంది
- 24 మంది కాంట్రాక్టర్లపై మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేస్తా..
- ఓడీఎఫ్ కామారెడ్డిగా ప్రకటించాలి
- ఎవరూ బాధ్యతగా విధులు నిర్వహించడం లేదనిపిస్తోంది
- బల్దియా తీరుపై అసహనం వ్యక్తం చేసిన మున్సిపల్ ఏడీ అనురాధ

20

బల్దియాను భ్రష్టు పట్టిస్తున్నారు

ఇంటర్వ్యూ Interview

ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాం

●అంజయ్య ,టీయూ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్



"భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌ను ఆహ్లాదకరమైన వాతావరణానికి నెలవుగా తీర్చిదిద్దాం. క్యాంపస్‌లో ఎటు చూసిన పచ్చదనమే. ఈ క్యాంపస్ 2006 వరకు ఉస్మానియాకు అనుబంధంగా ఉండేది. స్వాతంత్ర్యానికి ముందు ఇక్కడ నిజాం సైనిక శిబిరం ఉండేది. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దీనిని బీటీఎస్ (బేసిక్ టీచర్ ట్రేయినింగ్ సెంటర్)గా మార్చారు. ప్రస్తుతం క్యాంపస్‌లో జియో ఇన్ఫర్మేటిక్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మరోవైపు క్యాంపస్‌లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి." అని టీయూ సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపల్ డాకర్ అంజయ్య వివరించారు. 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వెల్లడించారిలా..

ఆంధ్రజ్యోతి : ప్రస్తుతం సౌత్‌క్యాంపస్‌లో ఎన్ని కోర్సులు ఉన్నాయి ? ఎంత మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు?

ప్రిన్సిపాల్: ప్రస్తుతం సౌత్‌క్యాంపస్‌లో నాలుగు కోర్సులు(జియో ఇన్ఫర్మేటిక్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) ఉండగా, ప్రస్తుతం 151మంది విద్యార్థులు ఉన్నారు. మొదటి సంవత్సరం అడ్మిషన్లకై రెండవ ఫేజ్ కౌన్సిలింగ్ జరుగుతోంది. అనంతరం పూర్తిస్థాయిలో విద్యార్థులు రానున్నారు.

ఆంధ్రజ్యోతి : క్యాంపస్‌లో విద్యార్థులకు ఏయే సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి?

ప్రిన్సిపాల్: విద్యార్థులకు అధునాతన ల్యాబ్‌లు, గ్రంథాలయం, విశాలమైన తరగతి గదులు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరు వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగింది. అంబులెన్స్ సౌకర్యం సైతం ఉంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కల్గకుండా క్యాంపస్ పరిధిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : క్యాంపస్‌లో పరిపాలన భవనం, స్వాగత తోరణం పనులు కొనసాగుతున్నాయా? ఎప్పటివరకు పూర్తి అయ్యే అవకాశం ఉంది, నిధుల కొరత ఎమైనా ఉందా?

ప్రిన్సిపాల్: సౌత్‌క్యాంపస్ అభివృద్ధి పట్ల తెలంగాణ యూనివర్శిటీ వీసీ సాంబయ్యగారు ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. దానిలో భాగంగానే సౌత్ క్యాంపస్‌లో పరిపాలన భవనంతో పాటుగా జియో ఇన్ఫర్మేటిక్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఫిజిక్స్, కెమిస్ట్రీ నూతన భవనాల నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. అనుకున్న గడువులోగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. నిధులకు ఎలాంటి కొరత కూడా లేదు.

ఆంధ్రజ్యోతి : ఇటీవల ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడిన వసతి గృహాలు అందుబాటులోకి వచ్చాయా?

ప్రిన్సిపాల్: ఇటీవల ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన విద్యార్థుల వసతి గృహాల్లో విద్యుత్ సమస్య నెలకొంది. కొన్ని సాంకేతిక కారణాలతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కానీ, ప్రస్తుతం నూతన వసతి గృహాలు విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులకు వసతిగృహంలో ఎలాంటి ఇబ్బంది కల్గకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : విద్యార్థుల కోసం క్రీడాస్థలం ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రిన్సిపాల్: టీయూ సౌత్‌క్యాంపస్ పరిధిలో క్రీడాస్థలం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మరికొన్ని రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నా.

ఆంధ్రజ్యోతి : హరితహారం కార్యక్రమంలో భాగంగా క్యాంపస్ ఆవరణలో ఎన్ని మొక్కలు నాటారు. మొదటి, రెండవ విడతలో నాటిన మొక్కలు బాగున్నాయా?

ప్రిన్సిపాల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా సౌంత్ క్యాంపస్ ఆవరణలో 3300ల మొక్కలు నాటడం జరిగింది. మొదటి, రెండవ విడతలో నాటిన మొక్కలు దాదాపుగా 70శాతం వరకు బాగున్నాయి. మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు నీరు అందిస్తూ సంరక్షిస్తున్నాం.

- భిక్కనూర్

సాగులో కొత్త ఒరవడి..

సాధించే అధిక దిగుబడి

● ఆధునిక పద్ధతి ద్వారా చెరకు సాగు ● ఎకరానికి 100 టన్నుల దిగుబడే లక్ష్యం

● ఆదర్శంగా నిలుస్తున్న రైతు సాయిరెడ్డి ● తోటి రైతులకు సలహాలు, సూచనలు


సాయిరెడ్డి సాగు చేసిన చెరకు పంట

కృషి

భిక్కనూరు: రాష్ట్రంలో ఒక రైతు ఎకరం చెరకు సాగుతో 25 టన్నులు లేదంటే ఎక్కువలో ఎక్కువ 30టన్నుల దిగుబడి సాధిస్తున్నారు. అదే మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లోనైతే అక్కడి రైతులు ఎకరానికి 120, 130, 150టన్నుల దిగుబడి సాధిస్తున్నారు. మన రాష్ట్రంలో సగటున ఎకరానికి 25టన్నుల దిగుబడి వస్తుంటే, అదే మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో సగటున 85టన్నుల దిగుబడి వస్తోంది. ఇంత వ్యత్యాసమా..? సరిగ్గా ఇదే విధంగా ఆలోచించాడు మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు సాయిరెడ్డి. మనం కూడా ఎందుకు 100టన్నుల దిగుబడి సాధించలేం.. అనే తలంపుతో మహారాష్ట్రలో చెరకు పంటలను, సాగు పద్ధతుల్ని పరిశీలించాడు. అక్కడితో ఆగకుండా.. అధునాతన పద్ధతుల్లో తనకున్న 22ఎకరాల్లో సీ093వీ297 రకం చెరకు పంటను డ్రిప్ ద్వారా సాగు చేపట్టాడు.. తక్కువ ఖర్చుతో ఎకరాకు 85టన్నుల దిగుబడి సాధించే దిశగా ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.. రైతు సాయిరెడ్డి. సాయిరెడ్డి సాగు చేసిన చెరకు పంటను స్థానిక వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి ఎకరానికి 85టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందని అంచనా వేశారు. దీంతో ప్రతీ రైతు ఈ పద్ధతి ద్వారా చెరకు పంటను సాగు చేయాలన్న ఉద్దేశంతో జిల్లాలోని చాలా మండలాల రైతులకు కామారెడ్డిలోని గాయత్రీ షుగర్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గాయత్రి షుగర్స్ అధికారులు జిల్లాలోని చాలా మంది రైతులకు సాయిరెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని చూపించి రైతు సాయిరెడ్డితో సాగు పద్ధతులను నేర్పిస్తున్నారు. సాగులో మెలకువలను సాయిరెడ్డి వివరిస్తుండగా పంటను పరిశీలించడానికి వచ్చిన రైతులు సందేహాలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం రైతు సాయిరెడ్డి వ్యవసాయ క్షేత్రం ప్రతిరోజు ఇతర మండలాల రైతులతో సందడిగా మారింది.

● అన్ని డ్రిప్ ద్వారానే..

తనకున్న 22ఎకరాల్లో సీ093వీ297 రకం చెరకు పంటను డ్రిప్ ద్వారానే రైతు సాయిరెడ్డి సాగు చేస్తున్నాడు. తక్కువ ఖర్చు, అధునాతన పద్ధతి ద్వారా సైంటిస్టు విజయ్ మాలీ సలహాలతో ముందుకు సాగుతున్నాడు. రెండు కళ్ల ముచ్చెలతో రెండు వరుసల చొప్పున 5ఫీట్ల గ్యాపుతో డ్రిప్ ద్వారా చెరుకు పంటను ఆయన సాగు చేస్తున్నాడు. ఎరువులను సైతం డ్రిప్ ద్వారానే ఉపయోగిస్తున్నాడు. చెరుకు పంటలో తేలికగా తిరిగే చిన్నట్రాక్టర్‌ను ఉపయోగిస్తున్నాడు. ఇద్దరు కూలీలతోనే 22ఎకరాల్లో పంటను సాగు చేస్తూ 100టన్నుల దిగుబడి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.

అధునాతన పద్ధతిలో సాగు ఇలా...

ముందుగా పెద్ద ట్రాక్టర్‌తో దుక్కి దున్ని 5ఫీట్ల కాలువల చొప్పున చేసి సిద్ధం చేసుకోవాలి. ఎకరాకు ట్రాక్టర్ పశువుల ఎరువు, రెండు బస్తాల సింగల్ సూపర్ పాస్ఫేట్(డీఏపీ అయితే ఎక్కువ ఖర్చు), క్వింటా వేపపిండి, బస్తా అమోనియం సల్ఫేట్, 10కేజీల ఫెర్రస్ సల్ఫేట్, 10కేజీల మెంగనీస్‌సల్ఫేట్, జింక్ సల్ఫేట్, సల్ఫర్, పిప్రోనిల్ గుళికలను తీసుకొని ఒక్కదగ్గర కలుపుకోవాలి. కలుపుకున్న దానిని ముందుగా సిద్ధం చేసుకున్న 5ఫీట్ల కాలువలో వేసుకోవాలి. అనంతరం మరల పెద్ద ట్రాక్టర్‌తో దున్నుకోవాలి. దింతో భూమిలో ఎరువులు కలవడం జరుగుతుంది. అనంతరం డ్రిప్‌ను వేసుకోవాలి. విత్తనం తయారు చేసుకొని రెండు కళ్ల ముచ్చెలు చొప్పున నరికి వాటిని తట్టు సంచుల్లో నింపుకొని వాటిని పెద్ద కడాయి గానీ, డ్రమ్‌లో కానీ వేసి విత్తన శుద్ధి చేసుకోవాలి. రెండు కళ్ల ముచ్చెలను సగం ఫీట్ దూరంతో రెండు వైపులో నాటుకొని మట్టిని కప్పుకోవాలి. నాటిన 16 నుంచి 18రోజుల్లో మొలకలు వస్తాయి. సైంటిస్టు సూచనలతో పంట చేతికొచ్చే వరకు ఎరువులను డ్రిప్ ద్వారా వేసుకోవాలి.


నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తున్న రైతు సాయిరెడ్డి

● ఎకరాకు 100టన్నుల దిగుబడే నా లక్ష్యం..



ఇరత రాష్ట్రాల్లో మాదిరిగానే నా వ్యవసాయ క్షేత్రంలో ఎకరాకు 100టన్నుల దిగుబడే నా ముందున్న లక్ష్యం. 8సంవత్సరాలుగా చెరకు పంటను సాగు చేస్తున్నా. కానీ ఎప్పుడు 35టన్నుల దిగుబడి కంటే ఎక్కు సాధ్యం కాలేదు. కానీ మహారాష్ట్రలో చెరుకు పంటలను సందర్శించి అక్కడి సాగు పద్ధతులను చూసిన తర్వాత నేను కూడా ఆధునిక పద్ధతులతో, సైంటిస్టు సూచనల మేరకు ఈ సంవత్సరం మార్చిలో 22ఎకరాల్లో సీ093వీ297 రకం చెరకు పంటను డ్రిప్ ఏర్పాటు చేసుకోని సాగు చేపట్టాను. తప్పనిసరిగా ఎకరాకు 85టన్నుల దిగుబడి వస్తుందని సైంటిస్టులు చెప్పారు.

- సాయిరెడ్డి, రైతు, తిప్పాపూర్

చెరకు రైతులకు సాయిరెడ్డి ఆదర్శం..



చెరకు రైతులకు మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు సాయిరెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారు. మన దగ్గర సగటున ఎకరాకు కేవలం 25టన్నుల దిగుబడి మాత్రమే సాధిస్తున్నాం. పక్కరాష్ట్రాల్లో ఎకరాకు 150టన్నుల కంటే ఎక్కువ దిగుబడి సాధిస్తున్నారు. మహారాష్ట్రలో చెరుకు పంటలను సందర్శించి అక్కడి సాగు పద్ధతులను చూసి తెలుసుకొని సైంటిస్టు సూచనలతో డ్రిప్ ద్వారా గత మార్చిలో 22ఎకరాల్లో చెరకు పంట సాగు చేపట్టాడు.

- వెంకట్రావ్, గాయత్రి షుగర్స్ అధికారి.

ఆధ్యాత్మికం

కొబ్బరి కాయ కొట్టిన తర్వాత
వాటిలో బొట్టు పెట్టకూడదు

భిక్కనూరు : మనం ఇంట్లోనో, ఆలయాల్లో మొక్కులు తీర్చుకోడానికి కొబ్బరి కాయలు కొడుతుంటాం. కొబ్బరికాయ కొట్టిన తర్వాత కొందరు ఆ కొట్టిన కొబ్బరి పచ్చల్లో కుంకుమ లాంటి బొట్టును పెడుతుంటారు. ఇలా చేయకూడదని వేద పండితులు చెబుతున్నారు. దేవుడికి బలిహరణ చేసేటప్పుడు మాత్రమే గుమ్మడి కాయ, ఇతర వాటిలో కుంకుమ ఇతర బొట్టులను పెడతారని పండితులు తెలుపుతున్నారు. అలాగని కొబ్బరి కాయ కొట్టిన తర్వాత పచ్చల్లో కుంకమ బొట్టులను పెట్టకూడదని చెబుతున్నారు. కొబ్బరి వచ్చల్లో కాస్త చెక్కర కానీ, ప్రసాదం కానీ పెట్టి దేవుని ముందు ఉంచితే మోక్షం అని పండతులు చెబుతున్నారు. దేవుడికి బలహరణ చేసే సమయంలో మాత్రం గుమ్మడి కాయ లేదా ఇతర వాటికి బొట్టు పెట్టవచ్చని చెబుతున్నారు.

లీడర్ వాయిస్

కాంట్రాక్ట్ అధ్యాపకులకు..
ఉద్యోగ భద్రత కల్పించాలి



ఆయా యూనివర్సిటీల్లో చాలీచాలనీ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ప్రభుత్వం వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన పనికి సమాన వేతనం చెల్లించడంతో పాటు కాంట్రాక్ట్ అధ్యాపకులకు అన్నింట సమాన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలి. రెగ్యూలరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి, పార్ట్ టైం లెక్చరర్స్‌ని అసిస్టెంట్ ప్రొఫేసర్‌లుగా మార్చాలి. ప్రభుత్వం ఇకనైనా చాలీచాలనీ వేతనాలతో, సరైన గౌవరం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలి. డిమాండ్‌లను నెరవేర్చాలి.

- నారాయణ, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

బాన్సువాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

● కార్యాలయంలోని రికార్డులు, డాక్యుమెంట్ల పరిశీలన ● దళారులు కార్యాలయ ఆవరణలో ఉండకూడదు: డీఆర్‌వో రమేష్

బాన్సువాడ : గత కొన్ని నెలలుగా బాన్సువాడ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్య దళారుల హవా అంటూ, అంతేకాకుండా సమయపాలన పాటించని సబ్ రిజిస్ట్రార్, అధికారులు అంటు ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో వరుస కథనాలు ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఎట్టకేలకు కథనాలకు జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా రిజిస్ట్రార్ అధికారి రమేష్ శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని రికార్డులు, డాక్యుమెంట్లు లను పరిశీలించారు.అంతేకాకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారుల పనితీరు, మధ్య దళారుల వ్యవస్థపై సబ్ రిజిస్ట్రార్ శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా దళారులు కార్యాలయ ఆవరణలో చుట్టుపక్కల ఉండకూడదు అని సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు.దళారీ వ్యవస్థ వల్ల సిబ్బందికి చెడ్డపేరు వస్తుందని వెంటనే ఆ వ్యవస్థను పూర్తిగా తొలగించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో ఈ నెల 8వ తేదీ మంగళవారం రోజున సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటించడం లేదని వచ్చిన కథనంపై అధికారులతో విచారణ చేపట్టారు. కార్యాలయానికి ఆలస్యంగా వచ్చామని విచారణలో వెల్లడించారు. పూర్తి నివేదికను తయారు చేసి జిల్లా కార్యాలయానికి పంపించాలని సబ్ రిజిస్ట్రార్‌కు ఆయన ఆదేశించారు. అలాగే డాక్యుమెంటర్లు నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వచ్చి రిజిస్ట్రేషన్ చేయకూడదని, ప్రతీది కూడా లబ్ధిదారుడే చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆంధ్రజ్యోతి జిల్లా రిజిస్ట్రార్ రమేష్‌ను పై అంశాలపై వివరణ కోరగా దుమ్మా అధికారులపై నివేదికను తయారు చేస్తున్నామని, త్వరలోనే విచారణ చేపట్టి తదుపరి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. అంతేకాకుండా దళారీ వ్యవస్థపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, ఎట్టి పరిస్థితుల్లో దళారులను ప్రోత్సహించకూడదని తెలిపారు. ప్రజలు నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, దళారులను నమ్మి మోసపోకూడదని ఆయన సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లలో కొన్ని తప్పుడు రిజిస్ట్రేషన్లు ఉన్నట్లు జిల్లా అధికారి దృష్టికి వచ్చినట్లు తెలిసింది. అలాంటి డాక్యుమెంట్లను విచారణ చేసేందుకు కొన్ని డాక్యుమెంట్లు జిల్లా అధికారి వెంట తీసుకువెళ్లినట్లు సమాచారం. ఈ విషయంపై వివరణ కోరగా అలాంటిది ఏమి లేదంటు సమాధానం దాటవేశారు.


ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



సబ్‌రిజిస్ట్రార్‌ను విచారిస్తున్న డీఆర్‌వో రమేష్

నీటి గుంతలో పడి చిన్నారి మృతి

కామారెడ్డి రూరల్ : తన స్నేహితులతో కలిసి ఆడుకుంటూ వెళ్లిన ఓ 18 నెలల చిన్నారి ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందినట్లు దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. మండలంలోని గర్గుల్ గ్రామానికి చెందిన శివరాత్రి సు జాత-లక్ష్మణ్‌ల కూతురు సౌమ్య (18 నెలలు) గురువారం మధ్యాహ్నం వేళలో తోటి స్నేహితులతో కలిసి ఆడుకుంటూ గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్తున్నానని వెళ్లి మార్గమధ్యలో గ్రామ బయట ఉన్న నీటి గుంతలో ప్రమాదవశాత్తు పడి మరణించిందన్నారు. అయితే శుక్రవారం ఉదయం బాలిక శవం నీటి గుంతలో కనిపించడంతో తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.



ప్రాజెక్టుల సమాచారం

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,054.90	90.31	9.214	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,900
వెండి	10 గ్రాములకు	రూ.	425



సినిమా గైడ్ కామారెడ్డి

ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

107గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

● కలెక్టర్ సత్యనారాయణ



మొక్కలు నాటుతున్న కలెక్టర్

లింగంపేట :జిల్లాలో 107గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. హరితహారంలో జిల్లాలో 1.30కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా ఇప్పటికి 99లక్షల మొక్కలు నాటినామని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండలంలోని భవానిపేటలో హరితహారం, మరుగుదొడ్ల నిర్మాణం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని,ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని నాటిన మొక్కలను కాపాడాలని ఆయన సూచించారు. జిల్లాలో రెవెన్యూ రికార్డుల సర్వే పకడ్బందీగా జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు సహకరించాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో దేవేందర్‌రెడ్డి,తహసీల్దార్ మో తీసింగ్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఏపీవో రజని,ఏపీఎం శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీలత, సర్పంచ్ పండరి, గ్రామస్తులు ఉన్నారు.

బీసీ హాస్టల్‌లో కిచెన్‌గార్డెన్ ఏర్పాటు..

మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో శుక్రవారం జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి దేవీదాస్ కిచెన్‌గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. కిచెన్‌గార్డెన్‌లతో విద్యార్థులకు తాజా ఆకుకూరలతో పాటు కాయకూరలు అందుతాయని వసతి గృహం, పాఠశాలల్లో కిచెన్‌గార్డెన్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రతీ విద్యార్థి టీకాలు వేయించుకోవాలి

కామారెడ్డి: ప్రతీ విద్యార్థి ఎంఆర్ వ్యాక్సీన్‌ను వేయించుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ కోరారు. శుక్రవారం కామారెడ్డిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తట్టు రూబెల్లా టీకా వ్యాక్సీన్ గురించి ప్రచార కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్, లయన్స్ వివేకానంద ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఆర్ టీకా అవగాహన పెద్ద బెలూన్‌ను కలెక్టర్ ఎగురవేశారు.విద్యార్థులందరూ వ్యాక్సీన్ వేయించుకొని వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు.

హరితహారంలో నిర్లక్ష్యం చేసిన క్షేత్ర సహాయకులకు మెమోలు

కామారెడ్డి: తెలంగాణ హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన నలుగురు క్షేత్ర సహాయకులకు మెమోలు జారీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీర్కూర్ మండలం నాచుపల్లి, బాన్సువాడ మండలం దేశాయిపేట్, నిజాంసాగర్ మండలం అంచంపేట్, కామారెడ్డి మండలం అడ్లూర్ క్షేత్ర సహాయకులకు, గ్రామ నోడల్ అధికారులకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ రూల్స్ ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

సౌత్ క్యాంపస్‌కు పచ్చ తోరణం

- పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం
- పక్కనే 44వ జాతీయరహదారి



క్యాంపస్ నుంచి దోమకొండకు వెళ్లే దారి వెంబడి ఉన్న చెట్లు



క్యాంపస్‌లో ఏపుగా ఉన్న నీలగిరి చెట్లు

భిక్కనూరు: మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో 44వ జాతీయ రహదారి పక్కన గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్ ఆహ్లాదకరమైన వాతావరణానికి నెలవు. క్యాంపస్‌లో ఎటు చూసినా పచ్చదనమే. ఈ క్యాంపస్ 2006 వరకు ఉస్మానియా క్యాంపస్‌కు అనుబంధంగా ఉండేది. స్వాతంత్ర్యానికి ముందు ఇక్కడ నిజాం సైనిక శిబిరం ఉండేది. స్వాతంత్ర్యం ఏర్పడ్డాక దీనిని బీటీఎస్ (బేసిక్ టీచర్ ట్రేయినింగ్ సెంటర్)గా మార్చారు.అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధంగా పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నిజాం కాలం నుంచే చెట్లు అధికంగా ఉండేవని చుట్టుపక్కల గ్రామాల పెద్దలు చెబుతారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ ప్రాంతం పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉంటుంది.44వ జాతీయ రహదారి నుంచి దోమకొండ వైపు వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపుల చెట్లు ఏపుగా గుహలాగా ఉంటాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం భారీ వర్షాలు, గాలుల కారణంగా పెద్దపెద్ద చెట్లు చాలా నెలకొరిగాయి. వాటి స్థానంలో క్యాంపస్ విద్యార్థులు చాలా మొక్కలను పెట్టి వాటిని సరంక్షించారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న హరిహారం కార్యక్రమంలో భాగంగా క్యాంపస్‌లోని ఖాళీ స్థలంలో చాలా రకాల మొక్కలను పెట్టారు.క్యాంపస్‌లోకి అడుగు పెట్టగానే పచ్చని చెట్లు స్వాగతం పలుకుతాయి. నిజాం కాలంలో నిర్మించిన రాతి కట్టడంతో ఉన్న వాటర్ ట్యాంకు. క్యాంపస్ ఎదుట ఉన్న ఫిరంగి క్యాంపస్‌కు అదనపు ఆకర్షణ.ప్రస్తుతం క్యాంపస్‌లో జియో ఇన్ఫర్మేటిక్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కోర్సులున్నాయి.సౌత్ క్యాంపస్‌లో విద్యార్థులకు అధునాతన ల్యాబ్‌లు, గ్రంథాలయం, విశాలమైన తరగతి గదులు, విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరు నూతన వసతి గృహాలు, అంబులెన్స్ సౌకర్యం సౌకర్యం కూడా ఉంది.

ఇంటర్వ్యూ

పేకాట స్థావరాలపై గట్టి నిఘా పెట్టాం



రాంబాబు, ఎస్సై భిక్కనూరు

ఆంధ్రజ్యోతి: మండలంలో పేకాట నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: మండలంలోని అన్ని గ్రామాల్లో పేకాట స్థావరాలపై నిఘా ఉంచాం. పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎంతటివారైనా సరే వదిలే ప్రసక్తి లేదు.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో బెల్టుషాపుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: మండలంలోని బెల్టుషాపులపై దాడులు నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే సహించేది లేదు. దాబాల్లో, రోడ్లపై సిట్టింగులు నిర్వహించే వారిపట్ల కఠనంగా వ్యవహరించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారా?

ఎస్సై: మండల కేంద్రంతో పాటుగా రోడ్డు పక్కన వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నాం. సరైన పత్రాలు, లైసెన్స్‌లు లేని వారికి, ఓవర్‌లోడ్ వాహనాలకు, హెల్మెట్ ఉపయోగించని వారికి జరిమానాలు విధిస్తున్నాం. ఆటోవాలాలకు అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: హరితహారం కార్యక్రమంలో భాగంగా పోలీసుస్టేషన్‌లో ఎన్ని మొక్కలు నాటారు?

ఎస్సై: హరితహారం కార్యక్రమంలో భాగంగా పోలీసుస్టేషన్‌లో 500ల మొక్కలు నాటడం జరిగింది. మొదటి, రెండో విడతల్లో నాటిన మొక్కలు సైతం ఏపుగా పెరిగాయి.

- భిక్కనూరు

డ్రైవింగ్ చేసిన మైనర్లకు కౌన్సెలింగ్

కామారెడ్డి: కామారెడ్డి పట్టణంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా మైనర్ విద్యార్థులు వాహనాలను నడుపుతూ పట్టుబడినట్లు పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన మైనర్లను డ్రైవింగ్ చేయవద్దని, 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్సు తీసుకొని వాహనాలను నడపాలని కౌన్సెలింగ్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. మరో సారి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి వదిలి పెట్టినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

'నిరుపేదల కోసమే నీటి శుద్ధి కేంద్రాలు'

తాడ్వాయి: గ్రామాల్లోని నిరుపేదల కోసమే నీటి శుద్ధి కేంద్రాలు ప్రారంభిస్తున్న ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం బాల వికాస ఆధ్వర్యంలో టెంపుల్‌టన్ ఇన్వెస్టుమెంట్ ప్రతినిధులు బాలక వికాస నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని పేద ప్రజలు కలుషితమైన నీటిని తాగుతూ రోగాల బారిన పడుతున్నారన్నారు. అందు కోసమే గ్రామాల్లో బాల వికాస ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభిస్తూ తక్కువ ధరకే పేదలకు నీటిని అందిస్తున్నామన్నారు.

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- కామారెడ్డిలో ఉద్యోగుల ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా



కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు

కామారెడ్డిటౌన్: రాష్ట్రంలో సర్వశిక్షా అభియాన్ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కింద తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్‌టీ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దామోదర్, కార్యదర్శి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు శైలజ, మండల నాయకులు, కో-ఆర్డినేటర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు, మేసెంజర్లు, సీఆర్‌పీలు తదితరులున్నారు.

కేజీబీవీలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి: డీఈవో

కామారెడ్డిటౌన్: జిల్లాలో 2017-18 సంవత్సరంలో బాలికల కోసం ఇంగ్లీష్ మీడియంలో హాస్టల్ వసతితో రెండు కేజీబీవీ స్కూళ్లలో ఖాళీలు ఉన్నాయని అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి మదన్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీబీపేట, రాజంపేట మండలాల్లో ఏర్పాటు చేసిన కేజీబీవీలో 6వ తరగతిలో 12 సీట్లు, 7వ తరగతిలో 15 సీట్లు, బీబీపేటలో 6వ తరగతిలో 10 సీట్లు, 7వ తరగతిలో 35 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గల బాలికల తల్లిదండ్రులకు సంబందిత కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను, మండల విద్యా శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

కంప్యూటర్ పుస్తకాల పంపిణీ

తాడ్వాయి: మండలంలోని ఎండ్రియాల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన యువసేనా యూత్ క్లబ్ ప్రతినిధులు ఉచితంగా కంప్యూటర్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా యువసేనా ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 30 మందికి ఉచితంగా ప్రతీ రోజు యువసేనా ఆధ్వర్యంలో కంప్యూటర్ విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళా రైతు మృతి

సదాశివనగర్ రూరల్: మండలంలోని ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన మహిళా రైతు కందడి లక్ష్మీ (45) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.ధర్మారావుపేట్‌కు చెందిన కందడి లక్ష్మీ వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ బోరు బావి వద్దకు వెళ్లింది. పని చేసి తిరిగి వస్తుండగా స్వంత పొలం వద్ద విద్యుత్ వైర్లు నెలపై ఉండడంతో కాలుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి భర్త గంగారెడ్డి ఇచ్చి ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి ఒక కుమార్తె పెళ్లికాగా కుమారుడు చంద్రారెడ్డి ఎంబీఏ చదువుతున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు కలుపుగోలుగా ఉంటూ అందరితో పనులు నిర్వహించే లక్ష్మీ చనిపోవడంతో ఇరుగుపోరుగు, బందువుల రోనలు అందరిని కలిచివేశాయి.

ఓడీఎఫ్ గ్రామాలుగా మారాలి: జేసీ సత్తయ్య

దోమకొండ: ఇప్పటి వరకు వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకోని వారు త్వరగా నిర్మించుకోవాలని జాయింట్ కలెక్టర్ సత్తయ్య అన్నారు. శుక్రవారం దోమకొండ, బీబీపేట్, అంబారిపేట్, తుజాల్‌పూర్ గ్రామాలను ఆయన సందర్శించారు. దోమకొండ, బీబీపేట్ మండలాల్లో నాలుగు గ్రామాలు తప్ప మిగితా అన్ని గ్రామాలు ఓడీఎఫ్ గ్రా మాలుగా గుర్తించబడ్డాయన్నారు.ఆయా గ్రామాల్లోని ప్రతీ ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకుంటే ఆ గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్ధవచ్చన్నారు. నెలాకరులోగా అందరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. అనంతరం ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి రూ 6 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ సాయిభుజంగరావు, సర్పంచ్ దీకొండ శారద తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం కేసులో ఒకరి అరెస్టు

మాచారెడ్డి: మండలంలోని ఘన్‌పూర్ (ఎం) గ్రామానికి చెందిన ఓ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారయత్నానికి పాల్పడి న ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు రూరల్ సీఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాజన్నసిరిసిల్లా జిల్లాలోని గంబీరావుపేట్ మండలం సముద్రాలింగాపూర్‌కు చెందిన బానోత్ రాజు అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ప్రశాంతమైన వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి: ఆర్డీవో

ఎల్లారెడ్డి టౌన్ : ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఆర్డీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పండుగలను ప్రజలను సుఖసంతోషాల మధ్య నిర్వహించుకోవాలని తెలిపారు. సమాజంలో నివసించే ప్రతీఒక్క మతానికి చెందిన వారు ఒకరినొకరు గౌరవించుకుంటు స్నేహభావంతో ముందకుసాగాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాధర్, స్థానిక సర్పంచ్ పప్పు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి

- పెద్ద చెరువుకట్టపై ఎత్తువంపులతో ప్రయాణానికి ఇక్కట్లు
- రహదారిని వెడల్పు చేయాలంటున్న స్థానికులు



ఎల్లారెడ్డి చెరువుకట్టపై బోల్తాపడిన లారీ (ఫైల్)



కట్టపై ప్రమాదంగా ఉన్న మూలమలుపు

ఎల్లారెడ్డి టౌన్ : పట్టణ శివారులోని పెద్ద చెరువుకట్ట ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు చెరువుకట్టపై ఉన్న హెచ్‌ఎంబీ(హైదరాబాద్- మెదక్- ఎల్లారెడ్డి- బోదన్) ప్రధాన రహదారిపై నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి.ఇంతవరకు బాగానే ఉన్నా చెరువు కట్ట ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం కావడం, ఎత్తు వంపులతో కూడి ఉండడంతో ప్రయాణాలకు ఇబ్బందిగా మారిందని ప్రయాణం చేయడమే కష్టంగా మారిందని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎత్తువంపులుగా ఉన్న రహదారిపై మలుపులు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు సైతం దగ్గరకు వచ్చేవరకు కనిపించే పరిస్థితి లేకపోవడంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందేమోనన్న భయందోళనను ప్రయాణీకులు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ రహదారిపై ఎక్కువగా ఎత్తు వంపులుగా ఉండడంతో తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలన్నీ కూడా ఓవర్లోడుతో వెళ్లడంతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. ముఖ్యంగా ఓవర్‌లోడ్‌తో వెళ్లే లారీలు పల్టీలు కొడుతూ ప్రమాదాలకు గురవుతున్నాయి. అయినా సంభందిత అధికారులు మాత్రం చెరువుకట్టను వెడల్పు చేయడమో, లేక ఎత్తువంపులుగా మారిన రహదారిని సమానంగా చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఇదివరకు ఈ రహదారిపై అనేక ప్రమాధాలు జరిగిన సంఘటనలున్నాయి. అయితే ఇదివరకు జరిగిన సంఘటలనలు పునరావృతం కాకుండా సంబందిత శాఖ అధికారులు చెరువుకట్టను వెడల్పు చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు, ప్రయాణులు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

ఎల్లారెడ్డిలో 2214 హెక్టార్లలో పంటల సాగు



సంతోష్ కుమార్, ఏవో ఎల్లారెడ్డి

ఆంధ్రజ్యోతి : మండలంలో ఖరీఫ్ సీజన్‌లో ఎన్ని హెక్టార్లలో పంటల సాగవుతుందని అంచనాకు వచ్చారు ?

ఏవో : మండలంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు 2670 హెక్టార్లలో పంటల సాగుచేస్తారని అంచనాకు వచ్చాం.

ఆంధ్రజ్యోతి :ఇప్పటివరకు ఎన్ని హెక్టార్లలో రైతులు పంటలు సాగుచేశారు ?

ఏవో : ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు రైతులు 2214 హెక్టార్లలో పంటలు సాగుచేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి : పంటలు రోగాల బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

ఏవో : ఖరీఫ్ సీజన్‌లో వరిపంటకు ప్రస్తుతం ఉల్లికోడు తీవ్రత అత్యధికంగా వుంది. దీని నివారణకు 39 గుళికలు 10 కిలోలు ఎకరాకు లేదా ఫిప్రినిల్ స్ప్రే 330 మిల్లీలీటర్లు ఒక ఎకారానికి పిచికారీ చేయాలి.

ఆంధ్రజ్యోతి :సమగ్ర సర్వేలో ఎంత మంది రైతుల వివరాలను సేకరించారు ?

ఏవో : సమగ్ర సర్వేలో భాగంగా 8200 మంది రైతుల వద్ద వివరాలను సేకరించడం జరిగింది. వీటిని ట్యాబ్‌లలో ఎంట్రీ చేసివుంచుతున్నాం.

ఆంధ్రజ్యోతి : రైతులకు ఖరీఫ్ సీజన్‌లో అందుబాటులో ఎరువులు ఉన్నాయా?

ఏవో : మండలంలో రైతుల పంటల సాగుకోసం ఎరువులను సకాలంలో అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం.

ఆంధ్రజ్యోతి : రైతులకు పంటల బీమా పథకంపై అవగాహణ కల్పిస్తున్నారా ?

ఏవో : మండలంలోని రైతులకు పంటల బీమాకోసం అవగాహణ కల్పిస్తున్నాం. బీమా పథకానికి ఆగస్టు 31 వరకు గడువు ఉంది. ఈ నెలాఖరులోపు పంటల పంట రుణాలను రెన్యూవల్ చేసుకోని పంటల బీమా పథకం కింద నమోదు చేసుకోవాలి.

- ఎల్లారెడ్డి టౌన్

సదాశివనగర్ మండల వ్యవసాయ విస్తీర్ణాధికారుల ఫోన్ నెంబర్లు

కుప్రియాల్	8341940905
సదాశివనగర్	9849207196
ధర్మారావుపేట్	8184878504
ఉత్తునూరు	9553077385
పద్మాజివాడి	90109724270
లింగంపల్లి	8008520164

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌడసంఘం అధ్యక్షుడు సంపత్‌గౌడ్

ఎల్లారెడ్డి టౌన్/లింగంపేట : జహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 17వ శతాబ్దంలో మొగలు పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 12మందితో సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని బహుజనుల స్వరాజ్యం కోసం పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు సంపత్‌గౌడ్ అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వాయిపాపన్న 367వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈసందర్భంగా మండలంలోని గీతకార్మికులకు గిరకతాళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ స్వామి, ఎస్సై సృజన,శంకర్‌గౌడ్ తదితరులున్నారు.



లింగంపేటలో గీతకార్మికులకు గిరకతాళ్ల మొక్కలను పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

సదాశివనగర్‌లో..

సదాశివనగర్ రూరల్: సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలను అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వమే నెలకోల్పాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు లింగాగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్దార్ పాపన్న గౌడ్ 367వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో నాగగౌడ్, రాగుల నారాగౌడ్, సాయాగౌడ్, సుభాష్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డిష్ నర్సాగౌడ్, మల్లాగౌడ్, మైసాగౌడ్, ముత్తాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ: దోమకొండ, బీబీపేట్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దోమకొండ మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో పాపన్న జయంతిని గ్రామ గౌడ సంఘం సభ్యులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, బీమాగౌడ్, తిర్మల్ గౌడ్, సిద్దాగౌడ్, పోతగోని వెంకట్ గౌడ్, యాదగిరి గౌడ్, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలో..

గాంధారి: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవల గురించి వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాలర్జున్‌గౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, అంజాగౌడ్, భాస్కర్‌గౌడ్, యేష్‌గౌడ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్, తాడ్వాయి గ్రామాల్లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి ఉత్సవాలు స్థానిక గౌడసంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కార్యక్రమంలో మండల గౌడసంఘం అధ్యక్షుడు తార సత్యనారాయణగౌడ్ నాయకులు బాల్‌రాజు గౌడ్, పులికిష్టాగౌడ్, చుక్క శ్రీనివాస్‌గౌడ్, ఎర్రోల శంకర్‌గౌడ్, బీమాగౌనోల్ల పోతాగౌడ్, తాటిపాముల శంకర్‌గౌడ్, ఎల్లాగౌడ్, మురళిగౌడ్, అంజాగౌడ్, దశాగౌడ్, కిషన్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట: మండల కేంద్రంలో శుక్రవారం గౌడసంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలీలో గల గాంధీ విగ్రహం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, సభ్యులు కిషోర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దేవరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతిని శుక్రవారం మండలంలోని ఆయాగ్రామాల్లో గౌడసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గౌడసంఘం మండల అధ్యక్షుడు నాగభూషణంగౌడ్ గౌడసంఘం ప్రతినిధులు మీసాల ప్రవీణ్‌గౌడ్, నాడెం రమేష్ గౌడ్, నరేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, బాలక్రిష్ణగౌడ్, రాజేశ్వర్‌గౌడ్, సిద్దాగౌడ్, నందంగౌడ్, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట : నాగిరెడ్డిపేటలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మండల గౌడ అధ్యక్షుడు మురళిగౌడ్, కార్యదర్శి వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ నారాగౌడ్, మధుసుధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో..

కామారెడ్డిటౌన్: సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి గీత పారిశ్రామిక సంఘం, తెలంగాణ గౌడ సంఘం, రేణుక యూత్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా సిరిసిల్లా రోడ్‌లోని రేణుకా ఎల్లమ్మ ముందు సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు ఎంజీవేణు గోపాల్‌గౌడ్,కిష్టాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం



ఆర్డీవోకు అవిశ్వాస తీర్మాన కాపీని అందజేస్తున్నవార్డు సభ్యులు

ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డి మేజరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌పై వార్డు మెంబర్లు అవిశ్వాస తీర్మానాన్ని శుక్రవారం ఆర్డీవో దేవేవందర్‌రెడ్డిని కలిసి అవిశ్వాస తీర్మాన ప్రతిని ప్రవేశపెట్టారు. ఉప సర్పంచ్ పదవీకాలానికి నాలుగేళ్లు పూర్తి కావడం, సమయం కలిసి రావడంతో అధికార పార్టీకి చెందిన ఉప సర్పంచ్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టడంతో స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది. మేజరు గ్రామపంచాయతీ పరిధిలో 16 వార్డులకు గానూ ప్రస్తుతం 15 మంది వార్డు మెంబర్లు అందుబాటులో ఉండగా ఒక్క వార్డు మెంబర్ విదేశాలకు వెళ్లి పోయారు. ప్రస్తుతం ఉన్న 15 మంది వార్డు మెంబర్లలో 12 మంది వార్డు మెంబర్లు ఆర్డీవోను కలిసి ఉపసర్పంచ్ స్థానానికి అవిశ్వాసం కోసం తీర్మాన ప్రతిని అందజేశారు. నాలుగేళ్ల సమయం ముగిసిపోవడంతో పాటు, ప్రస్తుత ఉపసర్పంచ్ సర్పంచ్ భాధ్యతలు చేపడుతున్నారు. కాగా ఉపసర్పంచ్ వార్డు మెంబర్లపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని తమను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కాలనీల్లో పనులు సక్రమంగా నిర్వర్థించడం లేదని ఆర్డీవోతో వారు పేర్కొన్నారు.

కేసులను ఎత్తివేయాలని ఆర్డీవోకు వినతి

కామారెడ్డి కల్చరల్: విద్యార్థులపై నమోదైన ఆక్రమ కేసులను ఎత్తివేయాలని శుక్రవారం ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రాజలింగం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రాష్ట్ర పోలీసు శాఖ అనుమతితో జేఏసీ చైర్మన్ కోదండరాం యాత్రను అధికార పార్టీలోని కొందరు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారన్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸........................
2. SGNI ▸........................
3. FTLI ▸........................
4. CPYO ▸........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸........................
2. వేశంమాస ▸........................
3. కాగారారం ▸........................
4. వాదేయంల ▸........................

చెప్పగలరా?


ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి





స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?


రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.

టీచర్ : !!!!!!!!!!



music editing | sound reports | voice weather | sports announce

క్రాస్ వర్డ్



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

పట్టా రాని పాట్లు

- పాసుపుస్తకాలు అందక రైతుల్లో ఆందోళన
- బ్యాంకుల్లో అందని రుణాలు

రుద్రూరు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ పేరుతో ముద్రించిన పట్టాపుస్తకాలకు బదులు నూతనంగా తెలంగాణరాష్ట్ర పట్టాపుస్తకాలను ముద్రించి మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 9నెలల క్రితం నామమాత్రంగా కొంత మంది రైతులకు తెలంగాణ రాష్ట్రపట్టా పుస్తకాలను అందజేశారు. ఇది క్షేత్రస్థాయిలో ఎక్కడ అమలు కావడం లేదు. జిల్లాలో ఏ మండలాన్ని చూసిన రైతులకు పట్టాపుస్తకాలు అందలేని పరిస్థితులు ఉన్నాయి. పట్టాపుస్తకాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టాపుస్తకాలు ఉంటేనే రుణాలను ఇస్తామని బ్యాంకు అధికారులు తెల్చి చెబుతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, అధికారులు చేస్తున్న తప్పిదాలతో రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. పంట పెట్టుబడికోసం రుణాలు లేక ప్రైవేటు అప్పులు తెచ్చి మరి పంటలను సాగు చేసే దుస్థితి రైతులకు దాపురించింది. ప్రైవేటు అప్పులకు కాస్తంత వడ్డీ ఎక్కువైన రైతులకు తీసుకోకతప్పడం లేదు. దీంతో పంటపై వచ్చిన దిగుబడి లాభాలు కాస్త తెచ్చిన అప్పులు, వడ్డీలకు సరిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వపెద్దలు ఇలా అవస్థల పాలు చేయడం గమనార్హం.

● రుణమాఫీపై సైతం నీలినీడలు..

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని చెబుతున్నా ఆ పథకం ఎక్కడా సత్ఫలితాలను ఇవ్వడం లేదు. కొత్త రుణాల కోసం ఎవరైన రైతులు బ్యాంకుకు వెళ్తే మీకు రుణమాఫీ అయినా అది వడ్డీకే సరిపోయిందంటూ, ఇంకా బ్యాంకుకు అప్పు ఉన్నావంటూ బ్యాంకు అధికారులు చెబుతుండటంతో రైతులు కంగుతింటున్నారు. ప్రభుత్వం రైతుసంక్షేమం కోసం చేస్తున్న కృషి చూస్తుంటే నిజమేనా? కాదా అన్న సందేహాలు రైతులను వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ చూసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రుణాలు రాక, రుణమాఫీ పూర్తిస్థాయిలో వర్తించక రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు స్పందించి తెలంగాణ రాష్ట్ర పట్టాపుస్తకాలను త్వరలోనే అందించి రైతుల సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే రైతులు ఆందోళన బాటే పట్టే ప్రమాదముంది.

● 9నెలలుగా కార్యాలయం చుట్టూ చక్కర్లు..

కొత్త పట్టాపుస్తకాల కోసం రైతులు తహసీల్దార్ల కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్న ప్రయోజనం మాత్రం శూన్యం. ఇదిలా ఉండగా కొత్త భూములను కొనుగోలు చేసిన రైతులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టాపుస్తకాల కొరతతో రిజిస్ట్రేషన్లు కాక అవస్థలు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పట్టాపుస్తకాలు భూములు కొనుగోలు చేసిన వారికి సైతం రుణాలు అసలుకే అందడం లేదు. పట్టామార్పిడి చేసుకునే వారికి సైతం పట్టాపుస్తకాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. పట్టామార్పిడి చేసుకోవాలన్న ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఉన్న డబ్బులు ఖర్చు చేసి మరి భూములను కొనుగోలు చేస్తే పెట్టుబడికి చిల్లిగవ్వ సైతం లేదని భూములు కొనుగోలు చేస్తున్న రైతులు వాపోతున్నారు. ఇంత దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నా ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చే ప్రత్యామ్నాయ చర్యలను సైతం చేపట్టడంలో విఫలమవుతోంది.

రాష్ట్రమంతటా ఇదే సమస్య..



ఒక్క మన జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఈ సమస్య ఉంది. దీనిపై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లడం జరిగింది. రాష్ట్రస్థాయిశాఖ అధికారులు స్పందిస్తే ఈ సమస్యను పరిష్కరి ంచవచ్చు. అప్పటి వరకు మేము కూడా ఏమి చేయలేం.

- డేవిడ్ బర్నాబాస్, తహసీల్దార్, రుద్రూరు

ఒక్క పీహెచ్‌డీ అవార్డు రాకపోవడం శోచనీయం : వీసీ

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో పదేళ్లగా ఒక్క పీహెచ్‌డీ అవార్డు కూడా రాకపోవడం శోచనీయమని, పరిశోధన, నాణ్యత ప్రమాణాలు మరింత పెంపుచేయాలని తెలంగాణ యూనివర్సిటీ వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ సాంబయ్య అన్నారు. అధ్యాపకుల ర్యాంక్ ఏదైనా సమన్యాయం సీనియారిటీ ప్రాతిపదికగా తాను నిర్ణయాలు తీసుకుంటానని, అందరికీ అవకాశాలు కల్పిస్తానని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం పలు విభాగాలకు చెందిన ప్రొఫెసర్లకు పలు పదవులను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరింత బాధ్యతతో విధుల్లో రాణించాలని ఆయన సూచించారు. అఫిలియేటెడ్ కళాశాలల గవర్నింగ్ బాడీలో కూడా సహాయ ఆచార్యులను నియమిస్తానని ప్రస్తుతం ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించి రద్దు చేస్తానన్నారు. వీసీ, రిజిస్ట్రార్‌లను అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఘనంగా సన్మానించా రు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ సాంబయ్య

● టీయూలో సేంద్రియ సేద్యం..

తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో 570 ఎకరాల సువిశాలమైన స్థలంలో 10 ఎకరాలలో ఆర్గనిక్ ఫార్మింగ్ ద్వారా కూరగాయలు పెంచాలని నిర్ణయించినట్లు వీసీ సాంబయ్య తెలిపారు. సెంట్రల్ లైబ్రెరీ పక్క స్థలంలో భూమిని చదును చేయడం ప్రారంభించారు.

● సీజీసీగా ప్రొఫెసర్ నసీం నియామకం..

తెలంగాణ యూనివర్సిటీ కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కింద ప్రొఫెసర్ నసీం నియామకం అయ్యారు. రెండు సంవత్సరాల పాటు ఉంటారు. కళాశాలల ప్రారంభం అనుమతులు, తనిఖీలు, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిలింగ్ విధులు ఉంటాయి. తన నియామకం పట్ల వీసీ సాంబయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. వర్సిటీ ఆంగ్లం విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ కేవీ రమణాచారిని నియమించారు.

22న కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

నిజామాబాద్ అర్బన్: కాళేశ్వరం ప్రాజెక్టు కింద జిల్లాలో చేపట్టనున్న 20, 21 ప్యాకేజీ నిర్మాణాలపై ఈనెల 22న జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తన చాంబర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 20, 21 ద్వారా ఎన్ని గ్రామాలకు ప్రయోజనం కలుగుతుందో ప్రభావిత గ్రామాల ప్రజలకు ప్రజాభిప్రాయ సేకరణ గురించి తెలియజేయాలన్నారు. ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ జరిగే తేదీ, సమయం గ్రామ పంచాయతీలకు అందజేసినా మరోసారి గ్రామాలలో ప్రచారం చేయించాలన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు, కోరికలను వీడియో రికార్డింగ్ చేయించి ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు, సరైన సమాధానం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు సమాచారం అందించాలని ఆదేవిధంగా కార్యక్రమానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఎన్ని గ్రామాలు ముంపునకు గురవుతున్నాయో ఆ గ్రామాల ప్రజలకు తప్పనిసరిగా సమాచారం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జి డీఆర్‌వో వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

● ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

● చీరల పంపిణీకి ఏర్పాట్లు..

రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నందున అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బతుకమ్మ చీరల పంపిణీపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంత్యోదయ, అన్నపూర్ణ, ఆహార భద్రత కార్డులు ఉన్న వారందరికి చీరలు అందజేస్తామన్నారు. జిల్లాలో 5లక్షల 13వేల 734 మంది పంపిణీ చేయాల్సి ఉన్నందున అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పంపిణీ కార్యక్రమానికి గ్రామ, మండల, నియోజకవర్గ, పట్టణ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమానికి నోడల్ అధికారిగా డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ నగరానికి నగర కమిషనర్ నాగేశ్వర్‌రావు, రూరల్ నియోజకవర్గానికి ఆర్‌డీవో వినోద్‌కుమార్, ఆర్మూర్ నియోజకవర్గానికి ఆర్మూర్ ఆర్‌డీవో శ్రీనివాస్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాలకు సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌లను నియమించామన్నారు.సమావేశంలో డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, ఏడీ మార్కెటింగ్ రియాజ్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

టాస్క్‌ఫోర్స్ తనిఖీలకు బ్రేక్

● ఆహార తనిఖీ విభాగంలో సిబ్బంది కొరత

ఆర్మూర్ : జిల్లాలో ఆహార పదార్థాల కల్తీపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిలిచిపోవడం అనుమానాలకు తావిస్తోంది. జూలైలో పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించినా.. ఇటీవల కాలంలో తనిఖీలు జరగడం లేదు. మొదట్లో హడావిడి చేసి హడలెత్తించినా ఆ తర్వాత తనిఖీలే కరువయ్యాయి. ఏది చేసినా మొదట్లో ఆర్భాటం చేసి, ఆ తర్వాత పట్టించుకోకపోవడం పరిపాటిగా మారింది. ఆహార పదార్థాల కల్తీలపై తనిఖీ కూడా అలాగే ఉంది. జిల్లాలో ఆహార పదార్థాల తనిఖీలకు పోలీసులకు ప్రత్యేకాధికారాలు ఇవ్వడంతో ఉన్నతాధికారులు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. వీరు ఆహార తనిఖీ విభాగం అధికారులతో తనిఖీ చేయాలి. ఆహార విభాగంలో ఇన్‌చార్జీ అధికారి ఉండడం, ఆయన జిల్లాకు తగిన సమయం కేటాయించకపోవడంతో తనిఖీలు అటకెక్కాయి. గతంలో జిల్లాలో గెజిటెడ్ స్థాయి ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ ఉండగా, కరీంనగర్‌కు బదిలీ చేశారు. కామారెడ్డికి చెందిన నాన్‌గెజిటెడ్ స్థాయి ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జీగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. నిజామాబాద్ కంటె ఎక్కువగా కామారెడ్డిలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ లేనందున టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించలేకపోతోంది. జూలైలో తనిఖీలు నిర్వహించినా కల్తీ నిర్ధారణ నివేదిక ఇంతవరకు అందకపోవడం గమనార్హం. టాస్క్‌ఫోర్స్ ఎంత తనిఖీలు చేసినా ఆ తర్వాత చర్యలు ఉండడం లేదు.

● ల్యాబ్ రిపోర్ట్ రావడంలోనూ జాప్యమే..

టాస్క్‌ఫోర్స్ తనిఖీల సందర్భంగా దుకాణాలలో శాంపిల్స్ సేకరించారు. వీటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపారు. వీటి ఫలితాలు ఇంతవరకు రాలేదు. ఫలితాలు ఎందుకు రావడం లేదనేది అర్థం కావడం లేదు. శాంపిల్స్ పెద్ద వ్యాపార సంస్థల నుంచి సేకరించారు. పట్టణంలో పేరొందిన స్వీట్ హౌజ్‌లు, ఆయిల్ దుకాణాలు, రైస్ మిల్లుల నుంచి శాంపిల్స్ సేకరించారు. ల్యాబ్ నుంచి రిపోర్ట్ వచ్చినా అధికారులు ఉద్దేశపూర్వకంగా గోప్యంగా ఉంచుతున్నారా? అనే సందేహం వ్యక్తమవుతోంది. ఎందుకంటే శాంపిల్స్ సేకరించిన దుకాణాల యజమానులు పలుకుబడి కలిగిన వారు ఏదైనా మార్చేయగల సత్తా ఉన్నావారు. నెగిటివ్ నివేదిక వస్తే వారి బ్రాండ్‌కు కళంకం వస్తుంది. తొందరగా నివేదిక వస్తే బాగుంటుందని, ఎంత జాప్యం జరిగితే అంత బలహీనమవుతుందని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

● బహిరంగంగా నూనె అమ్మకాలు..

వంట నూనెలు విడిగా అమ్మడానికి వీలులేదు. కానీ ఆర్మూర్‌లో బహిరంగంగా విచ్చల విడిగా వంటనూనె విడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ చేస్తున్నారు. మామూలు ట్యాంకులలో నిల్వ ఉంచుతున్నారు. ఏసీపీ కార్యాలయం ఎదుటే నాలుగైదు దుకాణాలున్నాయి. ఇక్కడ ఆయిల్ మిల్లులు లేవు. ఎక్కడి నుంచో తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు ఆర్మూర్‌లో తనిఖీలు నిర్వహించలేదు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నూనె విక్రయాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

'జిల్లాలో 93 శాతం హరితహారం లక్ష్యం పూర్తి'

నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడవ విడత హరితహారంలో జిల్లా 93శాతం లక్ష్యం పూర్తి చేసిందని కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రగతిభవన్‌లో హరితహారంపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యానికి ఇంకా 7 శాతం పనులు మిగిలి ఉన్నందున వాటిని తొందరగా పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా నాటిన మొక్కల వివరాలను ఎంపీడీవోల ద్వారా తెలుసుకున్నారు. రికార్డులలో చూపిన విధంగా లక్ష్యం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మిగిలిన 14లక్షల మొక్కలను ఈ నెలలోనే నాటి వంద శాతం లక్ష్యం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో డీఎఫ్‌వో ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.




ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్యాగుల భారం..

దింపరేం ?

- బండెడు పుస్తకాలతోనే బడికి



ఆంధ్రజ్యోతి, కామారెడ్డి: పాఠశాలల్లో చదివే విద్యార్థుల బ్యాగుల భారం తగ్గించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల క్రితం ప్రత్యేక జీ.వోతో పాటు ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులకు బండెడు పుస్తకాలను మోసే పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ, జీ.వో 22ను తుంగలో తొక్కుతూ విద్యార్థులకు అదనంగా పుస్తకాలను అంటగడుతూనే ఉన్నాయి. ఇప్పటికీ ఉభయ జిల్లాల్లోని బడులలో బ్యాగుల బరువు తగ్గింపుపై ఎలాంటి చర్యలు మొదలు కాలేదు. పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో విద్యార్థులు బండెడు పుస్తకాలను మోసుకుంటూ ఈసరోమంటో బడికి వెళ్లి వస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు బ్యాగుల మోతల నుంచి విముక్తి కలిగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆదేశాలు ఇవే..

1నుంచి 5వ తరగతి పిల్లలకు మాతృభాషలోనే బోధించాలి. ఇంగ్లీష్, లెక్కలు, ఎన్విర్న్‌మెంటల్ సైన్స్‌కు సంబంధించి ఎస్‌సీఈఆర్టీ రూపొందించిన పుస్తకాలనే వాడాలి. వంద పేజీల నోటు పుస్తకాలనే వినియోగించాలి. స్కూల్‌లో లైబ్రెరీ బుక్స్ అలవాటు చేయాలి. స్పోర్ట్స్, గేమ్స్ తప్పనిసరిగా ఉండాలి. ఇంటి నుంచి వాటర్ బాటిల్‌లు తెచ్చుకునే పద్ధతిని ఆపేయాలి. పాఠశాలలోనే తాగునీరు అందించాలి. చేతి రాత కోసం వారంలో మూడు సార్లు 100 పేజీల నోటు పుస్తకాల్లో రాయించాలి. 1,2 తరగతులకు బ్యాగు ఒకటిన్నర కిలోల బరువు మించొద్దు. 3,4,5 తరగతులకు రెండు కిలోల నుంచి 3 కిలోలు, 6నుంచి 10 వరకు 200ల పేజీల నోటు పుస్తకాలు వాడాలి. టెక్స్‌బుక్స్ మాత్రమే తీసుకెళ్లాలి. 6,7 తరగతులకు 4 కిలోలకు బరువు మించరాదు. 8,9 తరగతులకు 4.5 కిలోలకు మించొద్దు. 10వ తరగతి విద్యార్థులకు 5 కిలోల లోపు ఉండాలి.

విద్యార్థులకు తప్పని పుస్తకాల మోత..

విద్యా సంవత్సరం ఆరంభంలోనే విద్యార్థుల బ్యాగుల భారం తగ్గించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసినా విద్యార్థులకు పుస్తకాల మోత మాత్రం తప్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలు ఎన్‌సీఈఆర్టీ రూపొందించిన పుస్తకాలను బదులు ప్రైవేట్ పబ్లిషర్స్ ముద్రించిన పుస్తకాలను అంటగడుతూ విద్యావ్యాపారం చేస్తున్నారు. రకరకాల పేర్లతో నోటు పుస్తకాలను సైతం విద్యార్థులకు అంటగడుతున్నారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల స్థాయిలో పిల్లలు 6 కిలోల నుంచి 8 కిలోల బరువు మోస్తున్నారని అలాగే ఉన్నత పాఠశాలలో 12కిలోల నుంచి 15 కిలోల లోపు పుస్తకాల బరువు మోస్తున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా ప్రైవేట్, కార్పొరేట్ బడులన్ని బహుళ అంతస్థుల్లోనే నడుస్తున్నాయి. చిన్నచిన్న పిల్లలు సైతం అడ్డగోలు బ్యాగుల బరువుతో మెట్లు ఎక్కాల్సి రావడం వల్ల వారికి అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. పుస్తకాల బరువుతో వెన్నుపూస దెబ్బతినడం, మోకాళ్ల నొప్పులు ఇతరేతర సమస్యలతో చాలా మంది విద్యార్థులు బాధపడుతున్నారు. విద్యార్థుల బ్యాగుల భారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం పుస్తకాల బరువును తగ్గించేందుకు ఆదేశాలు జారీ చేసింది. కానీ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అమలు కావడం లేదు.

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్..

కేజీల కొద్ది పుస్తకాల బరువులను మోస్తున్న విద్యార్థులపై భారాన్ని తగ్గించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఉభయ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు బేఖాతర్ చేస్తున్నాయి. విద్య వ్యాపారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా పుస్తకాలను అంటగడుతూ విద్యార్థులతో బండెడు మోత మోయిస్తున్నారు. కేజీ చదువుల్లోనే కిలోల కొద్ది పుస్తకాల భారం మోస్తున్న చిన్నారుల బాధ అంతా ఇంతా కాదు. బ్యాగుల మోతతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు చలించడం లేదు. ప్రభుత్వ ఆదేశాలను పక్కన పెడుతూ పుస్తకాల సంఖ్యను తగ్గించాల్సింది పోయి అదనంగా పుస్తకాలను అంటగడుతున్నారని దీంతో విద్యార్థులు బ్యాగుల మోత మోయలేకపోతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో బ్యాగుల మోత తగ్గింపుపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

బరువు తగ్గింపుపై అవగాహన కరువు..

విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించడంపై ప్రభుత్వం, ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ విద్యాశాఖ అధికారులు జిల్లాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పాఠశాలలోనూ బ్యాగుల బరువు తగ్గింపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టలేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. పుస్తకాల మోతలు తగ్గించే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం విద్యాశాఖపై ఎంతైనా ఉంది. అన్ని పాఠశాలల్లో ఇది అమలు చేయాల్సి ఉంటుంది. అధిక బరువు మోయడం వల్ల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపైనే ఉంది. కానీ విద్యాశాఖ అధికారులు పాఠశాలలో అవగాహన కల్పించకపోవడంతో ఆయా పాఠశాలల యాజమాన్యాలు బ్యాగుల భారం తగ్గింపుపై ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోవడం లేదు.

ఓటరు లెక్క..ఇక పక్కా!

- త్వరలో ఐఆర్ఈఆర్ కార్యక్రమం
- ఇప్పటికే బీఎల్‌వోలకు ట్యాబ్‌ల అందజేత

కామారెడ్డి: ఓటరు లెక్క.. పక్కాగా తేలనుంది. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఓటర్లను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. ఈ మేరకు ఇంటెన్సీవ్ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోల్ రోల్స్ (ఐఆర్ఈఆర్) కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ మేరకు బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌వో)కు ట్యాబ్‌లను అందజేసింది. ఇటీవల వీరికి శిక్షణ సైతం ఇచ్చారు. దేశ వ్యాప్తంగా తొలుత అర్బన్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆ తర్వాత రూరల్ ప్రాంతాల్లో చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గ కేంద్రాల్లో తొలి విడతలో ఐఆర్ఈఆర్ కార్యక్రమం ప్రారంభించనున్నారు. మొదట సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి ఇంటి నెంబర్ అనుసంధానం చేసి జియో ట్యాగ్ చేయనున్నారు. ఓటర్ ఉంటే సవరించనున్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఓటు హక్కు కల్పించనున్నారు.

తొలుత ఈ నియోజకవర్గాల్లోనే		
జిల్లా పేరు	నియోజకవర్గం	ఓటర్ల సంఖ్య
కామారెడ్డి	కామారెడ్డి	1,75,958
కామారెడ్డి	ఎల్లారెడ్డి	1,75,618
కామారెడ్డి	బాన్సువాడ	1,75,167
కామారెడ్డి	జుక్కల్	1,57,321

ఇంటింటికీ తిరుగుతూ..

బీఎల్‌వోలు ఓటరు ఇంటికి వెళ్లే సమయం.. ఎవరి దగ్గర వివరాలు సేకరించారు ? వంటి అంశాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే అప్‌డేట్ చేయానున్నారు. ఇది వరకు బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి ఓరల్‌గా సమాచారం సేకరించే వారు . ఇంట్లో లేరు అని తెలియడంతో వెంటనే ఆ ఓటును తొలగించే వారు. ఇలా ఓట్లు తొలగింపు జాతీయ ఎన్నిక కమిషన్‌కు తలనొప్పిగా మారింది. ఓట్లు ఎందుకు తొలగించారు అని కోర్టుకు వెళ్లిన సంఘటనలు సైతం ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వాటిని నిరోధించేందుకు పక్కాగా ఓటరు లెక్క ఉండేందుకు జియో ట్యాగింగ్ విధానాన్ని చేయనున్నారు. ఒకరికి రెండు ఓట్లు వివహమై ఆ ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతుల పేర్లను తొలగించనున్నారు.

కొనసాగుతున్న ఓటరు నమోదు

జిల్లాల పునర్విభజన తర్వాత ఓటు హక్కును కల్పించేందుకు చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. 18 ఏళ్ల నిండిన యువతి, యువకులను గుర్తించేందుకు గతంలో సర్వే నిర్వహించారు. బీఎల్‌వోలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, కారోబార్లు, వీఆర్వో, వీఆర్ఏలు వ్యవహరిస్తున్నారు.

ప్రజలు సహకరించాలి..



తొలుత కామారెడ్డితో పాటు అర్బన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో ఓటర్ల జియో ట్యాగింగ్ చేస్తున్నాం. ఓటర్లందరు సహకరించాలి. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ సైతం ప్రారంభం కానుంది.

- మణిమాల, డీఆర్వో, కామారెడ్డి



మాడిపోయిన ట్యూబ్‌లైట్‌ను వెలిగిస్తున్న యువశాస్త్రవేత్త నరసింహాచారి(ఫైల్)

మాడిన ట్యూబ్‌లైట్‌తో మళ్లీ వెలుగులు

పగిలిన ట్యూబ్‌లైట్‌తో పర్యావరణానికి హాని

నవీపేట : మన ఇళ్లలో వాడే ట్యూబ్‌లైట్లు, సీఎఫ్‌ఎల్ బల్బులు కాలిపోతే వెంటనే మనం చెత్తబుట్టలో వేసి వాటి స్థానంలో కొత్తవి అమరుస్తాం.. కానీ కాలిపోయిన ట్యూబ్‌లైట్లు, సీఎఫ్‌ఎల్ బల్బులు తిరిగి వెలిగించడం ద్వారా డబ్బు పొదుపుతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామని అంటున్నారు నిజామాబాద్ జిల్లా నవీపేటకు చెందిన యువ శాస్త్రవేత్త మండాజీ నరసింహచారి. విద్యార్థిదశనుంచే నరసింహచారి పలు పరిశోధనలలో అవార్డులను దక్కించుకున్నాడు. అనేక పరిశోధనలు చేస్తూ శాస్త్రవేత్త కావాలన్న లక్ష్యంగా ముందుకు సాగాడు. అనుకున్న లక్ష్యం, పట్టుదల, కృషి, సంకల్పంతో నరసింహచారి ప్రస్తుతం యువశాస్త్రవేత్తగా రాణిస్తున్నాడు. ఆయన చేస్తున్న పరిశోధనలు సమాజానికి మేలు చేకూరేవి కావడంతో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందుతున్నాడు. ప్రస్తుతం యువశాస్త్రవేత్తగా ఆయన చేస్తున్న పరిశోధనలు గ్రామ పంచాయతీలకు కొత్త వెలుగులు ఇవ్వనున్నాయి. 40వాల్టుల ఫెయిల్ అయిన ట్యూబ్‌లైట్లు 5నుంచి 6మిల్లిగ్రాముల మెర్క్యూరీ మిగిలి ఉంటుందని ఒక ఫెయిల్ అయిన ట్యూబ్‌లైట్‌శుభ్రమైన నీటిలో పగిలిపోతే 22,685లీటర్ల నీరు అపరిశుభ్రం అవుతుందని పంట పొలాల్లో పగిలిపోతే మూడు నుండి ఐదెకరాల పొలం అపరిశుభ్రం అవుతుందని ఏదైన ఒక స్థలంలో పగిలిపోతే 360డిగ్రీల కోణంలో చుట్టు ఐదు వందల మీటర్ల దూరం మెర్క్యూరీ ప్రభావం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీని ప్రభావం ద్వారా మానవశరీరం అనేక రుగ్మతలకు దారితీసే ప్రమాదముందని ఆయన వివరించారు. తాను రూపొందించిన మాడిపోయిన ట్యూబ్‌లైటును వెలిగించే పరిశోధనకు పేటెంట్‌హక్కు పొందడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన విధి దీపాలలో భాగంగా ప్రతినెల అనేక ట్యూబ్‌లైట్లు మాడిపోవడం జరుగుతుందని వీటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం ద్వారా గ్రామపంచాయతీలకు అదనపు భారం పడుతుందని కాని తాను రూపొందించిన చారి ఫార్మూల ద్వారా మాడిపోయిన ట్యూబ్‌లైట్లను వెలిగించడంతో గ్రామపంచాయతీలకు తక్కువ ఖర్చు ఏర్పడుతుందన్నారు. హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్(ఎన్ఐఆర్‌డీ)లో టెక్నికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్న తాను గతంలోనే మాడిపోయిన ట్యూబ్‌లైటును స్లాటర్, చౌక్, హోల్డర్ లేకుండా వెలిగించే విధానాన్ని కనుగొనడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని 2015 సంవత్సరంలో సిమెన్స్ ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్థాయిలో గల ఆసియా ఖండంలోని 52దేశాలకు చెందిన మూడువేల ప్రాజెక్టులు పోటీకి రాగా భారతదేశానికి చెందిన తన మాడిపోయిన ట్యూబ్‌లైటును వెలిగించే ప్రాజెక్టుకు ప్రథమ స్థానం లభించిందన్నారు. దీనికి సంబంధించి తనకు సిమెన్స్ ఫౌండేషన్ వారు లక్ష రూపాయల విలువైన యాపిల్ ఐపాడ్‌తో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారన్నారు. తాను రూపొందించిన మాడిపోయిన ట్యూబ్‌లైటును వెలిగించే ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవితతో పాటు పలువురు కేంద్రమంత్రులు అభినందించారని ఆయన వివరించారు.

ట్యాలెంట్



నరసింహాచారిని అభినందిస్తున్న పార్లమెంటుసభ్యురాలు కల్వకుంట్ల కవిత(ఫైల్)




పునీతం.. పుష్కర స్నానం



వాహ్.. తీజ్



పల్లె వాతావరణం



పంటకు చీరకట్టు..




సూర్యాస్తమయం..



మంచెపై నెమళ్ల వయ్యారం




యేటిగట్టుపై సేదతీరుతున్న పక్షులు



అరె.. తాగేతందుకు నీళ్లు లేవు : గొంతు తడుపుకునేందుకు వానరాల పాట్లు..

సందర్భం



గలగల పారుతున్న గోదారి..

కోటి భావాలకు రూపం..



టవరెత్తు తాడిచెట్టు


నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

కోటి భావాలకు రూపం..చరిత్రకు ఆధారం.. మధురమైన భావం.. మరువని బంధం.. ప్రకృతి అందం.. తిరిగిరాని కాలాన్ని మధురమైన జ్ఞాపకాలను శాశ్వతంగా బంధించేదే ఫొటో.. ఆగస్టు19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా..

ఫొటోగ్రఫీ చరిత్ర...

1839 ఆగస్టు 19న ఫ్రెంచ్ దేశస్థుడు జుక్‌క్రూయిస్ మండే డాగ్యురే వెండిప్లేట్లను లెన్స్‌లుగా ఉపయోగించి తొలి ఛాయాచిత్రాన్ని రూపొందించాడు.ఆనాటి నుంచి ఆగస్టు 19న ఫొటోగ్రఫీ ప్రపంచానికి తెలిసింది. ఆనాటి నుంచి ఫొటోగ్రఫీలో ఎన్నో మార్పులు ఆవిష్కృతమయ్యాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా ఫొటోగ్రఫీ వన్నెతగ్గలేదు. లూయిస్ డగ్యురి చేసిన కృషి ఫలితంగా ఫొటోగ్రఫీలో ఆధునిక పద్ధతికి నాంది పలికింది. ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రతియేటా ఆగస్టు 19నప్రపంచదేశాలు ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.

-ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



సాహసం చేయరా డింబకా..



బతుకుబాటలో కాడెడ్లుగా మారి..




గిరిజన జీవనం..




మురికి గుంటలో బతుకు వేట






భక్తుల కొంగుబంగారం

పిట్లం దత్తాత్రేయుడు



పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి సమీపంలో 3 కీ.మీ దూరంలో గల భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం సిద్ధుల గుట్టపై శ్రావణ మాసం పురస్కరించుకొని ప్రతి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. 50సం.లు చరిత్ర కలిగిన నవనాధుల సిద్ధుల గుట్టపై పరమ శివుడు జోడు లింగాలలో భక్తులకు దర్శనం ఇస్తారు. పోతిరెడ్డి పల్లి శివారులో గల దట్టమైన చెట్లలో కూడిన గుట్టపై పెద్ద బండరాళ్ల మధ్య కొలువుదీరిన జోడు లింగాలు దర్శించుకున్న వారికి వారి కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ముఖ్యంగా సంతానం, పెళ్లి కావాల్సిన వారు సోమవారం ఈ సిద్ధుల గుట్టపై వెలసిన పరమశివుడిని దర్శించుకుంటే వారి కోర్కెలు తీరుతాయి. ఈ సిద్దుల గుట్టపైకి వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకున్నా భక్తులు కాలినడకన చెట్ల మధ్య నుండి నడిచి గుట్టపైకి చేరుకుంటారు. ప్రతి యేడాది సిద్ధుల గుట్టపై రెండు భారీ బండరాళ్ల మధ్య వెలసిన దత్తాత్రేయస్వామికి దత్తజయంతి ఆలయ కమిటి నిర్వాహాకులు పిట్లంకు చెందిన కోట సంఘయ్య, వెంకటమ్మ నిర్వహిస్తారు. దత్త జయంతి నాడు ఉదయం దత్తాత్రేయ జననం, ఉయాల సేవ, ప్రత్యేక పూజలు, రాత్రి భజనలు, భక్తులకు అన్నదానం చేస్తామని అన్నారు. శ్రావణమాసం నెల రోజుల పాటు పరమశివుడు జోడి సిద్ధులకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు కోనసాగుతాయని, ప్రతి మాసం మొదటి శనివారం పరమేశ్వరుని వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అభిషేకాలు, రాత్రి భజన, అన్నదానాలు కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఈ పుణ్యక్షేత్రం పరిసరాల్లో గుండం, పక్కనే జలపాతం కొనసాగుతుందని, పక్కనే గుట్ట నడుమ ముని పుట్టలు నాగలోకం దర్శనం ఇస్తాయని ఆలయ కమిటీ నిర్వాహాకులు కోట సంఘయ్య పేర్కొన్నారు. ఇంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రానికి రహదారి ఏర్పాటు చేసి అభివృద్ధికి దేవాదాయ శాఖ కృషి చేయాలని కోరుతున్నారు.

ఆధ్యాత్మికం



బండ మధ్యలో నుంచి వెళ్తున్న భక్తులు



గుట్టపైకి కాలి నడకన వెళ్తున్న భక్తులు

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN SPP MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR CINEMAS INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK One Mall 11.15,1.00,4.10,7.25,10.40
INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC CINEMAS **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR CINEMAS INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10

PVR CINEMAS CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR CINEMAS FROUM MALL 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC CINEMAS **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా - 10.50,4.25,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,2.00,10.20

ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC CINEMAS ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

S2 CINEMAS WARANGAL - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహాన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

BIG Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

సంగెంలో కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

బీర్కూర్: కుటుంబ కలహాలతో విరక్తి చెంది బాదవత్ రవి(35) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నసురుల్లాబాదు మండలం సంగెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగెం గ్రామానికి చెందిన రవి వివిధ పనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. రవికి రేణుక, సునీత ఇద్దరు భార్యలు ఉన్నారు. ఇద్దరి భార్యల మధ్య తరుచు గోడవలు జరిగేవి. ఈక్రమంలో రవి గురువారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. దీంతో కుటుంబసభ్యులు, 108లో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి అక్కడి నుంచి నిజామాబాద్‌కు తరలించారు.చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.

ఇంటర్వ్యూ

ఆన్‌లైన్‌లో పహానీలు పొందుపర్చి సరిచేస్తున్నాం



సంగమేశ్వర్, వీఆర్వో, బీర్కూర్

ఆంధ్రజ్యోతి: బీర్కూర్ కేంద్రంగా జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. దీనిపై ఏ చర్యలు తీసుకుంటున్నారు?

వీఆర్వో: అలాంటిదేమి లేదు. అనుమతులు తీసుకునే ఇసుకను తరలిస్తున్నారు. అక్రమ రవాణా జరగకుండా పకడ్బంది చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: బీర్కూర్‌లో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఎంతమందికి చెక్కులు అందజేశారు?

వీఆర్వో: కల్యాణలక్ష్మీ4, షాదీముబారక్ 5 మొత్తం 9మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశాం. కల్యాణలక్ష్మీ 2దరఖాస్తులు విచారణ పూర్తి చేశాం త్వరలో వారికి చెక్కులు అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: మొరం త్రవ్వకాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?


వీఆర్వో: మా దృష్టికి రాలేదు. ఎక్కడైనా అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: ఆన్‌లైన్‌లో పహానీలు పొందుపర్చడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి ?

వీఆర్వో: ఆన్‌లైన్‌లో పహానీలు రాని వారు తమ దృష్టికి తీసుకవస్తే వారికి ఆన్‌లైన్‌లో పొందుపర్చి సరి చేస్తున్నాం. ఎవరి వద్ద డబ్బులు తీసుకోవడం లేదు

లెన్స్ స్టోరీ

విద్యుత్ ఆదాచేయండి సారూ!



పట్టపగలు వెలుగుతున్న లైటు

బీర్కూర్ మండలంలోని అన్నారం గ్రామంలో పట్టపగలు వీధిదీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్‌శాఖ అధికారులు గానీ, గ్రామపంచాయతీ అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో విద్యుత్ వృథా అవుతుండగా మరో వైపు విద్యుత్ చార్జీలు కట్టాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

(- బీర్కూర్)

పచ్చటి పైర్లతో కళకళలాడుతున్న పల్లెలు

● 12 వేల ఎకరాల్లో పంటల సాగు ● బోరుబావులు, చెరువులు, లిఫ్ట్‌లే ఆధారం

బీర్కూర్: మండలంలోని పల్లెలు పచ్చటి పైర్లతో కళకళలాడుతున్నాయి. మండలంలోని ఏడు గ్రామపంచాయతీల పరిధిలో వరి పంటలు పుష్కలంగా సాగవుతున్నాయి. బీర్కూర్ మండలంలో 14,500ఎకరాల సాగుభూమి ఉంది. అయితే ప్రస్తుతం 10,500ఎకరాల్లో వరిపంట సాగవుతుంది. మరో 1500ఎకరాల్లో సోయా, మొక్కజొన్న, పెసర, మినుములు, కూరగాయలు తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. బీర్కూర్ మండలం వ్యవసాయాధారిత ప్రాంతం. ఇక్కడి రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం బాగుంటేనే రైతు కూలీలకు చేతి నిండా పని దొరుకుతుంది. దీంతో ఇక్కడి వ్యాపారాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ఇదిలా ఉండగా గత యాసంగిలో మార్చి 16న అకాల వర్షం కురిసింది. వడగండ్లు, బలమైన ఈదురు గాలులతో వర్షం కురవడంతో బీర్కూర్ మండలంలో సుమారు 7500ఎకరాల్లో పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రైతులందరికి పంట నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ వారికి ఇప్పటి వరకు ఎలాంటి పంటనష్ట పరిహారం కూడా అందలేదు. అయినప్పటికి వారు తమ బాధలను దిగమింగి పుడమి తల్లిని నమ్ముకుని మరోమారు పంటలను సాగు చేశారు. ప్రస్తుతం వరి పంటలు ఏపుగా పెరిగి కనువిందు చేస్తున్నాయి. ఈ సారైన పంటలు బాగా పండి తమ కష్టాలు తీరుతాయనే ఆశతో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. బీర్కూర్ మండలంలో బోరుబావులు, చెరువులు, ఎత్తిపోతల కింద సుమారు 12వేల ఎకరాల్లో వరి పంటలు, సోయా, మొక్కజొన్న, పెసర, మినుము, కూరగాయలు చేస్తూన్నారు. మండలంలో 3వేల వరకు బోరు బావులు ఉన్నాయి. వీటి కింద పంటలు గణనీయంగా సాగవుతున్నాయి. మరోవైపు చెరువుల కింద పెద్ద మొత్తంలోపంటలనుసాగు చేస్తున్నారు. ఇక కిష్టాపూర్, దామరాంచ, అన్నారం, చించోల్లి గ్రామాలలో లిఫ్ట్ ఇరిగేషన్ కింద పంటలు సాగుచేస్తున్నారు. గత యాసంగిలో జరిగిన ప్రకృతి భీభత్సం వల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని. ప్రభుత్వం పంటనష్ట పరిహారం అందించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



కిష్టాపూర్‌లో కళకళలాడుతున్న వరిపంట

'1న ఖిలాఫత్ దివాస్‌ను విజయవంతం చేయండి'

బాన్సువాడ: సీపీఎస్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని పునర్ధురించాలని కోరుతు సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఖిలాఫత్ దివాస్ (సామూహిక సెలవు)లో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పీఎస్‌సీపీఎస్‌ఈఏ బాన్సువాడ మండల ఉపాధ్యక్షుడు నీలం కుమారస్వామి తెలిపారు. శుక్రవారం మండలంలోని బుడ్మి గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల, నర్మద లకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, ఖాదీర్, రూప్‌సింగ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిప్రతాలను అందజేస్తున్న దృశ్యం

వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి

● బాన్సువాడ డీఎస్పీ నర్సింహారావు

బాన్సువాడ: వినాయకచవితి పండుగను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాన్సువాడ డీఎస్పీ నర్సింహరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాన్సువాడ డివిజన్‌లోని జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పెద్దకొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులు మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను 11రోజులు ప్రశాంత వాతావరణంలో ప్రజలందరు కుల, మత తేడాలు లేకుండా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు వినాయక మండపాల వద్ద శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలని ఆయన సూచించారు. అంతేకాకుండా నిమజ్జనం జరిగే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులకు, పోలీసులకు సూచించారు. విద్యుత్, రోడ్ల సమస్య లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. హిందు, ముస్లీం తేడా లేకుండా ప్రతీ ఒక్కరు కలిసిమెలసి జరుపుకోవాలన్నారు. బాన్సువాడలో శోభాయాత్ర దారిలో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, వెంటనే నిర్మాణం పూర్తి చేసి, సీసీ రోడ్డు వేసి రహదారిని ఏర్పాటు చేయాలని, నిమజ్జనం చేసేందుకు క్రేన్‌ను సిద్ధంగా ఉంచాలని గ్రామపెద్దలు అధికారులకు సూచించారు. ఆ విషయమై పరిశీలించి పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు, ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్, మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, తహసీల్దార్ గోపీ, ఎంపీడీవో నగేష్, ఎస్ఐ చంద్రశేఖర్, శివరాజ్, జిల్లా కోఅప్షన్ మెంబర్ బాబా, దుద్దాల అంజి రెడ్డి,ఎజాజ్, డివిజన్‌లోని అధికారులు, ప్రజాప్రతినిధులు, మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నర్సింహారావు

నేడు పుల్కల్‌లో హనుమాన్ పూజ

బిచ్కుంద: మండలంలోని పుల్కల్ గ్రామంలో శనివారం పెద్దఎత్తున హనుమాన్ పడి, పూజలు నిర్వహిస్తామని సర్పంచ్ రామరాజుపటెల్ తెలిపారు. గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద గత పదకోండు సంవత్సరాల కిందట హనుమాన్ పడి చేశారు. మళ్లీ ఇప్పుడు గ్రామప్రజలు శ్రేయస్సు కొరకు గ్రామపెద్దలు, ప్రజలు అందరి నిర్ణయంతో మళ్లి పెద్ద ఎత్తున హనుమాన్‌పరు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పరిసర గ్రామాల ప్రజలందరు భారీ సంఖ్యలో ఈ ఉత్సవానికి హాజరై తీర్థప్రసాదాలు పొందాలని పుల్కల్ గ్రామపెద్దలు కోరారు.

'ప్రతీ ఒక్కరు తమ ఇళ్లలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి'

బీర్కూర్: ప్రతీ ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీర్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండలస్థాయి అధికారులు, ఉపాధి హామీ, ఐకేసీ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భరత్‌కుమార్ మాట్లాడుతు బీర్కూర్, నసురుల్లాబాదు మండలాల్లోని 17 గ్రామపంచాయతీల పరిధిలో నూటికి నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు ఎంత మేర మరుగుదొడ్లను నిర్మించారు, ఎన్ని వివిధ దశల్లో ఉన్నాయి, ఇంకా ఎన్ని నిర్మించాల్సి ఉంది తదితర విషయాలపై చర్చించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ఒక్కో మరుగుదొడ్డికి 12వేల రూపాయలు అందజేస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని, మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారి ఇళ్లలో మరుగుదొడ్లు కట్టుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏరియా కో-ఆర్డినేటర్ రవిందర్, ఏపీవో మనోహార్, ఏపియం గంగాధర్, ఈవో హామిద్ అక్మాల్, ఈవోపీఆర్‌డీ భోజరావు, వివిద గ్రామాల వీఆర్వోలు, పంచాయతి కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో భరత్‌కుమార్

3వ రోజుకు చేరిన డాక్‌సేవక్ నిరవధిక సమ్మె

పిట్లం: మండల కేంద్రంలోని తపాల కార్యాలయం ముందు ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 3వ రోజుకు చేరింది. గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ సభ్యులు తమ డిమాండ్స్ పరిష్కారం అయ్యేంత వరకు నిరవధిక సమ్మె చేపడుతామన్నారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతు ఏఐజీడీఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పే కమిటీ రిపోర్ట్‌ను వెంటనే అమలు చేయాలని, 8గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, సౌకర్యం కల్పించాలని, టార్గెట్ పేర్లతో జీడీస్‌లను బలవంతం చేయడం, వేధించడం ఆపి వేయాలని డిమాండ్‌లను చేశారు.

ఇంటర్వ్యూ

సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం



రాంనారాయణగౌడ్, సేర్ప్, నిజాంసాగర్

ఆంధ్రజ్యోతి: 2017-18 సంవత్సరానికి బ్యాంక్ లింకేజి రుణాలు ఎన్ని సంఘాలకు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు?

అధికారి: రూ.13కోట్ల 65లక్షల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 70లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలు 37 సంఘాలకు అందించాం.

ఆంధ్రజ్యోతి: స్త్రీనిధి కింద ఎన్ని రుణాలను అందించనున్నారు.

అధికారి: 225సంఘాలకు 6.50కోట్లు అందించేందుకు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3.50కోట్ల రూపాయలను అందించాం.

ఆంధ్రజ్యోతి: డ్వాక్రా మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఎలా అభివృద్ధి చెందుతున్నారు?

అధికారి: డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలలో స్త్రీనిధి కింద వందశాతం, బ్యాంకు లింకేజీ యాభై శాతం రుణంతో ఆసక్తి ఉన్న వ్యాపారాన్ని తప్పనిసరిగా నెలకోల్పుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో బకాయి పడ్డ సంఘాలు ఎన్ని ఉన్నాయి? వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: బకాయిపడ్డ సంఘాలు 28 ఉన్నాయి. ఈ సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తూ రికవరీ శాతాన్ని పెంచి సంఘాన్ని బలోపేతం చేస్తున్నాం.

లెన్స్ స్టోరీ

వృథాగా మరుగుదొడ్లు



నిజాంసాగర్‌లోని మరుగుదొడ్లు

నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో మరుగుదొడ్లు నిరూపయోగంగా దర్శనం ఇస్తున్నాయి. మరుగుదొడ్ల తలుపులు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుకుంటున్నా వాడుకలోకి తీసుకరావాలనే ఆలోచన అధికారులకు లేకుండా పోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాలని మండలవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. (-నిజాంసాగర్)

లింకు రహదారుల సొగసు చూడతరమా!

● ఇది నిజాంసాగర్ మండల కేంద్రంలోని రోడ్ల దుస్థితి

నిజాంసాగర్: మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వకార్యాలయాలకు, ఆసుపత్రికి వెళ్లే లింకు రహదారుల దుస్థితి అధ్వానంగా తయారైంది. ఈ రహదారుల వెంట ముళ్ల పొదలతో పాటు, కంకర తేలడంతో పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. మండల కేంద్రంలోని అచ్చంపేట్ ప్రధాన రహదారి నుంచి తహసీల్ కార్యాలయానికి, ప్రభుత్వ కార్యాలయానికి, జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఆసుపత్రికి వెళ్లే రహదారితో పాటు మండల కేంద్రం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టుకు వెళ్లే బైపాస్‌రోడ్డు ముళ్ల పోదలు, పిచ్చి మొక్కలు యేపుగా పెరిగి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ రహదారులను తారురోడ్లుగా మార్చాలని ఆలోచన ప్రజాప్రతినిధులకు, అధికారులకు లేకపోవడం గమనార్హం. తహసీల్ కార్యలయానికి వెళ్లే రహదారికి ఏపుగా ముళ్ల పొదలు పెరిగిన వాటిని తొలగించాలనే ఆలోచన ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయ అధికారులకు లేకుండా పోయిందని మండల వాసులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టుకు వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో పర్యాటకులు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పంధించి మండల కార్యాలయాలకు వెళ్లే రహదారులకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జర దేఖో!!





మండల కేంద్రం నుంచి వెళ్లే రహదారి.. పోలీస్‌స్టేషన్, ఆసుపత్రికి వెళ్లే రోడ్డు ఇలా..

రూర్బన్ పథకం పనులను పరిశీలించిన కేంద్ర బృందం

జుక్కల్: మండలంలో జరుగుతున్న రూర్బన్ పథక పనులను శుక్రవారం కేంద్ర బృందం అధికారి కరీం మాలిక్ పరిశీలించారు. కెంరాజ్ కల్లాలిలో స్మశాన వాటిక నిర్మాణ పనులు, బస్వాపూర్ బస్టాండు నిర్మాణ, జుక్కల్ గోడౌన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రూర్బన్ పథకంలో 180కోట్లు నిధులు రావడంతో అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూర్బన్ రాష్ట్ర పరిశీలకుడు నర్సింలు, ఈజీఎస్‌పీడీ చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.



బస్టాండు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

బాన్సువాడ బాలుర ఉన్నత పాఠశాలలో సమస్యలు

● తెరిచి ఉన్న బోరు బావి ● పాకురు పట్టి ఉన్న నీటి ట్యాంక్ ● పట్టించుకోని అధికారులు





తెరచి ఉన్న బోరుబావిని చూస్తున్న విద్యార్థులు.. పాకురు పట్టిన నీటి ట్యాంకు ఇలా..

బాన్సువాడ: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయి. పాఠశాల ఆవరణలో బోరు బావి తెరచి ఉండడంతో విద్యార్థులు బోరుబావి గుంతను చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు బోరుబావిని పూడ్చడంలో నిర్లక్ష్యం వ్యవహారిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో బోరు బావులు తెరిచి ఉండడం వలన చాలామంది పిల్లల ప్రాణాలు పోయాయని ఒకవైపు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు గుంతలు పూడ్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో ఉన్న నీటిట్యాంకు పూర్తిగా పాకురు కట్టి ఉంది. ఆ నీటినే విద్యార్థులు ఉపయోగిస్తున్నారు. పాఠశాలలో ఇన్ని సమస్యలు ఉన్న పాఠశాలలో సమస్యలు ఏమి లేవంటు ప్రధానోపాధ్యాయుడు చెప్పుకోస్తున్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి పాములు సంచరించే ప్రమాదం ఉందని,అయిన పిచ్చిమొక్కలు తొలగించడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

చదువుల తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

జుక్కల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సరస్వతీమాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. అంతకు ముందు విగ్రహా ఊరేగింపు నిర్వహించారు. విద్యార్థులు కోలాటం చేస్తూ నృత్యాలు చేశారు. అనంతరం సరస్వతీమాత విగ్రహానికి పెరుగు, పాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కె.సాయాగౌడ్, సర్పంచ్ బొల్లి గంగాధర్, ఎస్ఎంసీ చైర్మెన్ దిలీప్, ఎంపీపీ బస్వంత్ శెట్కార్, జడ్పీటీసీ మాదవ్‌రావు దేశాయి, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి కుశాల్, హెచ్ఎం బస్వంత్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద మండలంలో..

బిచ్కుంద: మండల కేంద్రంలోని ఎస్సీ వాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహా ప్రతిష్టాపన కోసం ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారి కోసం అన్నదానం ఏర్పాట్లు చేశారు. విగ్రహా ప్రతిష్టాపనకు మండల ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.



సరస్వతీదేవికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

పిట్లం: మండల కేంద్రంలోని పండిత్ జవహార్‌లాల్ నెహ్రూ విగ్రహం వద్ద శుక్రవారం గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. అధ్యక్షుడు సాయాగౌడ్ మాట్లాడుతు గీత కార్మికుల కోసం కార్మికుల ఉపాధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడని, రజకుల కాలంలో బ్రిటిష్ వారితో పోరాడిన మహాయోధుడు, బడుగు, బలహీన వార్గల అభివృద్ధికి పోరాటాలు చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, మాజీ ఎంపీపీ మహిఫాల్‌గౌడ్, దస్తాగౌడ్, సంగాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, దత్తాగౌడ్, రామాగౌడ్, సత్యంగౌడ్, రమణగౌడ్, రవిగౌడ్, శంకర్‌గౌడ్, గౌడసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ మండలంలో..

జుక్కల్: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుండుర్, దోసపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన కూడలి వద్ద సర్దార్ పాపన్నగౌడ్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను గౌడసంఘం సభ్యులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కె. సాయాగౌడ్, మాట్లాడుతూ ఆయన చేసిన సేవల గురించి కోనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం సభ్యులు సాయాగౌడ్, మాహులి, సందీప్‌గౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్‌లో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రతీ ఒక్కరికి రుబెల్లా టీకాలు వేయించాలి

● బిచ్కుంద మండల ఆరోగ్య బోధకుడు దస్తీరాం

బిచ్కుంద: 19సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులకు తట్టు వ్యాధి నిరోధక రుబెల్లా టీకాలను తప్పకుండా వేయించాలని మండల ఆరోగ్యశాఖ బోధకుడు దస్తీరాం అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చిన్నారులకు ఉచితంగా రుబెల్లా టీకాలను వేశారు.

పిట్లం మండలంలో..


పిట్లం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన తట్టు మరియు రూబెల్లా టీకాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు రుబెల్లా టీకాలు ఇస్తున్నామని వైద్యాధికారి శివకుమర్ తెలిపారు. పిట్లంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, బ్లూబెల్స్ మాడల్‌స్కూల్, బోయివాడ పాఠశాల, ఆయా పాఠశాలలో టీకాలు పిల్లలకు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగయ్య, నరేందర్, సిస్మితారాయ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సంతోష్, లక్ష్మినారాయణ, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రామాగౌడ్, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, --------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	21) సి	29) సి	37) ఎ
		14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
1) బి	7) సి	15) సి	23) సి	31) బి	39) ఎ
2) ఎ	8) ఎ	16) బి	24) డి	32) డి	40) ఎ
3) సి	9) డి	17) సి	25) బి	33) ఎ	41) సి
4) ఎ	10) బి	18) డి	26) ఎ	34) సి	42) ఎ
5) ఎ	11) బి	19) సి	27) సి	35) డి	43) సి
6) బి	12) ఎ	20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 30

విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20

అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఫ్ఏ/ ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు

ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా

ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న

ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్

ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ

దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5

వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 80

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి

అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24

చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka

వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.

ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30

వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు వ్యవధి: రెండేళ్లు

అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31

వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సింద్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సింద్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప

21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్థిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్



46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ

47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

ప్రైవేటుకు దీటుగా బోధన

ఆదర్శం

● టీచర్ల కృషికి గ్రామస్థుల తోడ్పాటు ● 120 నుంచి 250కి చేరిన విద్యార్థుల సంఖ్య ● ఆదర్శంగా నిలుస్తున్న పిట్లం ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాల

పిట్లం : ప్రైవేటుకు దీటుగా పిట్లం ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులతో కళకళలాడుతోంది. ప్రభుత్వం తెలుగు మీడియం పాఠశాలకు విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఎలాగైన పూర్వవైభవం తేవాలనుకున్నారు ఉపాధ్యాయులు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని నియోజకవర్గ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎంపీ బీబీపాటిల్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి 1 నుండి 5 వ తరగతి వరకు ప్రభుత్వం నుండి అనుమతి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరగా , 2017 సం.లో ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం బోధనకు అనుమతి ఇచ్చింది. అందరి సహకారంతో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం నేర్పుతున్నామని చెబుతూ వారి పిల్లలను సర్కారు పాఠశాలకు పంపాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాల తేడాలని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందించే బోజనం, దుస్తులు, బ్యాగులు, పౌష్టికాహారం పై తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించారు. బడిఈడు పిల్లలందరికీ విద్యానందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఏ విధంగా నష్టపోతున్నారో సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రైవేటుకంటే ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన ఇంగ్లీష్ బోధించగలమని నమ్మకం కలిగించారు. మధ్యతరగతి కుటుంబాలకు ప్రైవేటు ఫీజులు ఎంత భారంగా మారినాయో తెలుపడంతో తల్లిదండ్రులు మార్పు చెంది, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు తల్లిదండ్రులు వారివారి పిల్లలను ప్రైవేటు పాఠశాల మాన్పించి, ప్రభుత్వ పాఠశాలకు పంపుతున్నారు. ప్రభుత్వం నూతనంగా 2017లో ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లబోధన ఏర్పాటుకు కృషి చేయడం నిరుపేదలకు చాలా బాగుందని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




విద్యార్థులందరికీ ఒకే రకమైన దుస్తులు



గదులలో వాల్‌పెయింటింగ్

తల్లిదండ్రుల ఆశలు వమ్ముకానివ్వం..



ప్రైవేటు పాఠశాలను మాన్పించి ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో తాము చెప్పగానే చేర్పించిన విద్యార్తుల తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చక్కని బోధన అర్థమయ్యేలా బోదిస్తాం. ఉత్తమ విద్యార్థులుగా తాయరు చేయడానికి నిరంతం కృషి చేస్తాం.

-రాములు, ఉపాధ్యాయుడు

గదులు సరిపోవడం లేదు..



ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. గదులు సరిపోవడం లేదు. గదులు లేక ఇబ్బందికరంగా ఉంది. ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాల చాలా బాగుంది. కొత్త తరగతి గదులను నిర్మించాలి.

-వైష్ణవి, విద్యార్థిణి

అందరి సహకారంతోనే సాధ్యం..



మండల కేంద్రంలో ఇంగ్లిషు మీడియం ఏర్పాటు అందరు ప్రజాప్రతినిదులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సహకరించారు. ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులను చేర్పించాలని తాము చేపట్టిన ప్రచారానికి అందరు తోడ్పాటు అందించారు.

-రమేష్‌వర్మ, ప్రదానోపాధ్యాయుడు

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..



ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లిష్ బోధనకు అవసరమైన సౌకర్యాలు, ఇతర వస్తువులు అందరి సహాకారంతో అందిస్తాం. ప్రైవేటు పాఠశాలను మరిపించే విధంగా ప్రైమరీ పాఠశాలలో చక్కని వాల్‌పేయింటింగ్ వేయించాం, విద్యార్థులకు ప్రభుత్వం పూర్తిస్థాయి సహాకారం అందిస్తుంది.

-దేవీసింగ్, ఎంఈవో

బల్దియాను భ్రష్టు పట్టిస్తున్నారు

బల్దియా తీరుపై అసహనం వ్యక్తం చేసిన మున్సిపల్ ఏడీ అనురాధ

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి బల్దియాను బ్రష్టు పట్టిస్తున్నారని ఎవరూ కూడా బాధ్యతగా విధులు నిర్వహించడం లేదని అనిపిస్తుందని మున్సిపల్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె కామారెడ్డిలో రోజంతా పర్యటించారు. ఉదయం పట్టణంలో ఆయా వార్డులో శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల పథకం(ఓడిఎఫ్)పై వార్డులో పర్యటించి ప్రజలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలని, పట్టణంలో అన్ని వార్డులో ఓడీఎఫ్ ప్రకటించాలని అధికారులకు సూచించారు. అన్ని వార్డులో ఈనెల 30లోపు మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకులు లేని ఇండ్లు ఉండదని తెలిపారు. ఓడీఎఫ్ కామారెడ్డిగా ప్రకటించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఆయా విభాగాలను పనిశీలించారు. రికార్డులను పరిశీలించారు. ఇంజనీరింగ్ విభాగంలో అభివృద్ది పనులు పెడింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్‌లు ఎవ్వరూ కూడా సరిగ్గా పనులు చేపట్టడం లేదని ఏంఈ భూమేశ్వర్‌పై మండిపడ్డారు. ఇంచార్జీ కమీషనర్, ఆర్డీవో శ్రీనుతో ఫోన్‌లో మాట్లాడారు. కాంట్రాక్టర్‌లు, అధికారులు ఎవ్వరూ కూడా బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు. పనులు చేయని 24 మంది కాంట్రాక్టర్‌ల తీరుపై మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ వెంకట్‌నాయక్ అప్పజెప్పిన పనులు ఎంటి చేస్తున్న పనులేందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ వాహన అనుమతి లేకున్నా వాహనంపై తిరుగుతున్నారని, దీంతో ఓడీఎఫ్ పర్యవేక్షణకు ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. సానిటేషన్ వ్యవస్థ దరిద్రంగా ఉందన్నారు. పిన్ పాయింట్, ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహంచడం లేదని, ఎక్కడ చూసిన చెత్త కుప్పలు పేరుకుపోయాయని అన్నారు. ఎన్విరాల్ మెంట్ ఏఈ పనితీరు బాగులేదని ఫోజులు, ఇగోలు మాత్రం భాగా ఉన్నాయని ఆర్డీవోకు తెలిపారు. అన్ని విభాల అధికారులు పనితీరు మార్చుకోవాలని, బల్దియా అభివృద్దికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈ భూమేశ్వర్, టీపీవో శైలజ, మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి, ఆర్‌ఐ నరేందర్, తదితరులున్నారు.

ప్రభుత్వ విప్ దిష్టి బొమ్మను దహనం చేసిన విద్యార్థి సంఘాలు

కామారెడ్డిటౌన్ : విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గంపగొవర్ధన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదిన జేఎసి చైర్మన్ కొదండరాం చేపట్టిన అమరవీరుల స్పూర్తి యాత్రను అడ్డుకుని, టెంట్ కూల్చివేసి, జేఎసి విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసిన టీఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ విప్ సైతం ఈ దాడికి పోత్రహించాడని ఆరోపించారు. ఇప్పడికైె విప్ విద్యార్థిలోకానికి క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళన నిర్వహించిన విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు పెట్టడం సరికాదని, వెంటనే కేసులు ఎత్తివేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆజాద్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్, జీవీఎస్ అద్యక్షుడు ప్రేమ్‌దాస్, నాయకులు సురేష్, విఠల్, నిమ్మసురేష్, నరేందర్, రమేష్, భాస్కర్ తదితరులున్నారు.



ప్రభుత్వవిప్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు



సంతోషిమాతకు లక్ష గాజుల అలంకరణ

కామారెడ్డి కల్చరల్ : కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల శ్రీ షిరిడి సాయి మందిరంలోని సంతోషిమాత అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల అలంకరణ చేశారు. అదే విధంగా అమ్మవారికి ఇష్టమైనటువంటి 56 రకాల వంటకాలతో, పండ్లతో నైవేధ్యాన్ని సమర్పించారు. శ్రావణమాసంలో వచ్చే శుక్రవారం అమ్మవారికి ప్రీతిపాత్రమైన రోజు కావున అమ్మవారికి లక్షగాజుల అలంకరణతో పాటు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభించి 12 గంటలకు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి తమ తమ ఇష్టానుసారంగా నైవేధ్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల సౌభాగ్యాలు విరాజిల్లుతాయని భక్తులు అధిక సంఖ్యలో నమ్ముతారు.